

## ఇస్రో వందో ప్రయోగం

# విజయవంతం..

- నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎస్15
- నావిగేషన్ ఉపగ్రహం ఎన్వీఎస్-02ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ
- సరిగ్గా 19 నిమిషాల తర్వాత కక్ష్యలో ప్రవేశపెట్టిన వైనం
- వంద ప్రయోగాలతో సరికొత్త మైలురాయిని చేరుకున్న ఇస్రో
- ఇప్పటి వరకు 548 శాటిలైట్ల ప్రయోగం

2వ పేజీలో...




2వ పేజీలో...

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్

# సమావేశాలు

- తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- 30న స్పీకర్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

న్యూఢిల్లీ,జనవరి29 : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం ఈ నెల 30న జరగనుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు.



## మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ

# దిగ్భ్రాంతి

- ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ తక్షణ స్పందన
- సహాయక చర్యలపై సిఎంతో ప్రధాని పలుమార్లు సమీక్ష
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ/ప్రయాగ్‌రాజ్,జనవరి29 : మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణ సహాయక చర్యలకు ముఖ్యమంత్రి యోగి ఆదేశించారు. ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ ఇప్పటికే మూడుసార్లు యోగితో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. కుంభమేళా పరిస్థితి పై ప్రధాని మోదీ సమీక్షిస్తూనే ఉన్నారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ప్రధాని ఆదేశించారు. యూపీ ప్రభుత్వ అధికారులతో ఆయన టచ్‌లోనే ఉన్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చేపట్టాల్సిన చర్యల్ని ఆయన సూచించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా యూపీ సీఎంతో పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మహాకుంభమేళా లో తొక్కిసలాట జరగడంతో భక్తులకు యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ విజ్ఞప్తి చేశారు. గంగామాతకు సమీపంలోని ఘాట్ వద్ద స్నానాలు చేయాలని సూచించారు. త్రివేణి సంగమం కేంద్రం వైపు వెళ్లి మొక్కులు చెల్లించడానికి ఎవరూ వెళ్లందంటూ భక్తులను కోరారు. అమృత స్నానం కోసం చాలా ఘాట్‌లు ఏర్పాటు చేశామని, అక్కడ స్నానాలు చేయాలని కుంభమేళాలో ప్రచారం చేశారు. మౌని అమవాస్య సందర్భంగా యుపిలోని ప్రయాగ్ రాజ్ కు భక్తులు తండోపతండాలుగా తరలి రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 20మృతి చెందగా 50 మందికి పైగా భక్తులు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.



2వ పేజీలో...

## మహాకుంభమేళాలో

# భారీ విషాదం

ప్రయాగ్‌రాజ్,జనవరి29 : గత పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 20మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి.

- తొక్కిసలాటలో కనీసం 20మంది మృత్యువాత
- మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు
- చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన
- భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు
- తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం
- అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు




2వ పేజీలో...

## పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్

# విడుదల

### ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్..

### 27న ఎన్నికలు

**హైదరాబాద్,యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు. తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. వరంగల్, ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్-నిజామాబాద్, ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ -నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు.

## విద్యావ్యవస్థను

## భ్రష్టు పట్టించిన

# జగన్

- ప్రచారం కోసం వందల కోట్లు తగలేశారు
- అసర్ నివేదికతో అసలు గుట్టు బట్టబయలు
- గాడితప్పిన వ్యవస్థను బాగు చేస్తున్నాం
- కనీస వసతులు కల్పించేలా చర్యలు
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడి



2వ పేజీలో...

వాషింగ్టన్,జనవరి29 : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను ప్రకటించింది. ఈమేరకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు, ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాల ను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు ఓ నిర్ణయానికి రావాలని దానిలో వెల్లడించారు. ఉద్యోగాలు మానేద్దామని అనుకొని ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు.

2వ పేజీలో...




## ఆందోళన కలిగిస్తున్న ట్రంప్

# నిర్ణయాలు

**ఉద్యోగుల సంఖ్యను తగ్గించే యత్నాలు**
**బై అవుట్‌ను ప్రకటిస్తూ మెమో విడుదల**

**నెల్లూరు/తిరుపతి /శ్రీహరికోట యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో బుధవారం ఓ సరికొత్త మైలురాయి ని చేరుకుంది. రెండోతరం నావిగేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇస్రోకు ఇది వందో ప్రయోగం. శ్రీహరికో టలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ తెల్లవారుజామున 6.23 గంటలకు నిప్పులు చిమ్ముకు ంటూ నింగిలోకి దూసుకెళ్లిన జియోసింక్రనస్

పగ్రహాల్లో మూడు చంద్రయాన్ మిషన్లు, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య ఎల్1, ఒకే ప్రయోగంలో 104 శాటిలైట్లు, నావిగేషన్, భూ పర్యవేక్షణ ఉపగ్రహాలు ఉన్నట్టు తెలిపారు. కాగా, తాజాగా కక్ష్యలో ప్రవేశపెట్టిన ఎస్‌వీఎస్-02 ఉపగ్రహం ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250 కిలోలు. ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లొకేషన్ తదితర సేవలను ఈ ఉపగ్రహం అందిస్తుంది.

# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్

**మొదటిపేజీ తరువాయి...**

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** జగన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం జాతీయ సర్వే సంస్థ 'అసర్' నివేదికతో బయటపడిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. జగన్.. ప్రచారానికి మేనమామ, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని ధ్వజమెత్తారు. పబ్లిసిటీ కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేశారు తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. 2018లో తెదేపా హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు.. వైకాపా పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదికలో స్పష్టంగా వెల్లడించిందన్నారు. అడ్డగోలుగా జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేత, అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు.. తగ్గిన హాజరు శాతం, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం.. ఇలా అనేక అంశాలు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతున్నాయని మండిపడ్డారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు సరిగా చదవలేని పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వపు పాలకులు అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారన్నారు. అక్షరాలు, అంకెలు కూడా గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు ఉన్నారని, స్కూళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు కూడా సరిగా చదవలేని స్థితిలో ఉన్నారని, విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నానని వివరించారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని చెప్పారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారో తెలుసుకుని, మారుతున్న కాలానికి తగ్గట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య అందించే ప్రయత్నాలు చేయడం ప్రారంభించామన్నారు. విద్యార్థులకు క్రీడలతో సహా ఇతర రంగాల్లో కూడా గైడెన్స్ ఇవ్వడం, పాఠశాలలో కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం మొదలైన అనేక అంశాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నామన్నారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామని లోకేష్ ప్రకటించారు. విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని వెల్లడించారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామన్నారు.

## ఆందోళన కలిగిస్తున్న ట్రంప్ నిర్ణయాలు

**మొదటిపేజీ తరువాయి...**

కొవిడ్ తర్వాత చాలామంది ఉద్యోగులు రిమోట్ విధానంలో పని చేస్తున్నారు. తాజాగా వారు వారానికి ఐదు రోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది. ఈ కార్యాలయాల్లో విధులకు హాజరుకావడం ఇష్టం లేని ఉద్యోగులు దీనిని ఎంచుకోవచ్చని చెబుతున్నారు. సుమారు 10-15శాతం మంది దీనిని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతంగా అమలైతే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. ఓవైపు ఫెడరల్ నిధులు, రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. చాలా స్థానిక సంస్థల ప్రభుత్వాలు, నాన్ ప్రాఫిట్ సంస్థలపై దీని ప్రభావం ఉండనుంది. గతేడాది చివరికి అమెరికాలో దాదాపు 30 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దేశం మొత్తం ఉద్యోగుల్లో ఇది 1.9శాతానికి సమానం. ప్యూ రీసెర్చి సెంటర్ లెక్కల ప్రకారం ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి సగటున 12 ఏళ్లపాటు పని చేస్తాడు. తాజాగా ట్రంప్ ఆఫర్‌ను కొద్ది శాతం మంది ఆమోదించినా.. అది ప్రభుత్వ పాలన, ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అనుభవం ఉన్న ఫుడ్‌ఇన్‌స్పెక్టర్లు, నీటి పరీక్షల విభాగం, వైమానిక రంగం, నిత్యావసర వస్తువుల రక్షణకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య తగ్గవచ్చని భావిస్తున్నారు. మరోవైపు అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంప÷-లాయిస్ అధ్యక్షుడు ఎవరెట్ కెల్లీ మాట్లాడుతూ దీనిని వాలంటరీ బైఅవుట్‌గానే చూడాలన్నారు.

## మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**మొదటిపేజీ తరువాయి...**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక కుంభమేళాలో విషాదం చోటుచేసుకోవడంతో అంతా దిగ్భ్రాంతి నెలకొంది. మౌని అమావాస్య సందర్భంగా నెలకొన్న రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. 'ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా' అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చారు. మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం భక్తులు పోటెత్తారు. ఈక్రమంలోనే బుధవారం తెల్లవారుజామున రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. బారికేడ్లు విరగడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో కనీసం 20 మంది మృతిచెందినట్లు పలు మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే, యూపీ సర్కారు మాత్రం మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

## పెద్దిరెడ్డి అటవీభూముల కబ్జాపై విచారణ

**ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్‌ను ఆదేశించిన పవన్ కళ్యాణ్**

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** వైకాపా నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ విచారణకు ఆదేశించారు. పెద్దిరెడ్డిపై చిత్తూరు జిల్లా మంగళంపేట సమీపంలోని అడవుల్లో భూకబ్జా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ను పవన్ ఆదేశించారు. అటవీ భూముల ఆక్రమణలు, అడవుల ధ్వంసంపై విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. రికార్డుల తారుమారులో ఎవరి పాత్ర ఉంది? లబ్ధి పొందిందెవరో తేల్చాలని.. దీనిపై చట్టపరంగా ముందుకెళ్లాలన్నారు. సత్వరమే ప్రాథమిక నివేదిక అందించాలని పీసీసీఎఫ్‌ను పవన్ ఆదేశించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల కబ్జాపై ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. 'ఈనాడు-ఈటీవీ'లో వచ్చిన కథనాలపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఆక్రమణల వ్యవహారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పులిచర్ల మండలం మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో జరిగిన ఈ భూ అక్రమాలపై అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. 75 ఎకరాల అటవీ భూములు అక్రమంగా పెద్దిరెడ్డి కుటుంబం పరిధిలో చేర్చడంపై ఇప్పటికే సీఎం వద్దకు ప్రాథమిక నివేదిక చేరింది.

## తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం డైరీను ఆవిష్కరించిన ఏపీ డిజిపి



**మంగళగిరి యదార్థవాది ప్రతినిధి జనవరి 29:** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని బుధవారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్యలపై నిత్యం కలం ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ, అధికారులతో సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు కు సంఘం తరపున వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, సంఘం సభ్యులు బింగి సత్తయ్య, కోయ రామారావు, కె.వి నారాయణ, బోడపాటి సుబ్బారావు, శివశంకర్, సాంబశివరావు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ నెల 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీలూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో నాయకులు, ఇతర ఎంపిలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతోపాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈసారి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బ్జడెట్‌ను ప్రవేశపెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అధికార పక్షమే పార్లమెంట్‌ను స్తంభింపజేస్తూ? మంత్రి సుద్దులు చెబుతున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

# మహాకుంభమేళాలో భారీ విషాదం




దాదాపు మూడు గంటల పాటు తరలింపు ప్రక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి.. ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ

**మొదటిపేజీ తరువాయి...**

అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.

# పంచగ్రామాల భూ సమస్యకు పరిష్కారం

**12,149 ఇళ్లను రెగ్యులరైజ్ చేసేందుకు నిర్ణయం**

**సింహాచలానికి ప్రత్యమ్నాయంగా 500 ఎకరాలు**

**సిఎం చంద్రబాబు సమక్షంలో విశాఖ నేతలతో చర్చ**

**మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**

**అమరావతి,యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం పంచగ్రామాల సమస్యను త్వరలో పరిష్కారిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం ముఖ్య నేతలతోపాటు రెవెన్యూ, దేవాదాయ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతో ఈ రోజు కీలక సమీక్ష నిర్వహించారన్నారు. ఈ క్రమంలో చాలా ఏళ్లుగా ఉన్న ఈ సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఉన్నతాధికారులందరితో మాట్లాడారని తెలిపారు. అందులోభాగంగా సింహచలం పంచ గ్రామాల సమస్యపై పరిష్కారాన్ని ఆయన సూచించారని వివరించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి అనగాని, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు, ఎంపీ శ్రీభరత్ మీడియాతో మాట్లాడారు. దీనిపై లీగల్ ఓపీనియన్‌ను తీసుకోని కేంద్ర మాజీ మంత్రి పి. అశోక్ గజపతిరాజు అనుమతితో ప్రత్యమ్నాయంగా భూమి ఇచ్చి.. తద్వారా 12 వేల నివాసాలను రెగ్యూలరైజ్ చేసే కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకు వేళ్తోందన్నారు. 70 వేల మందికి మంచి జరిగేలా 296 జీవోను గతంలో టీడీపీ ఇచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదే ప్రభుత్వం ప్రస్తుతం ఆ దిశగా చర్యలు తీసుకోంటుందని తెలిపారు. 0 నుంచి 150 యార్డ్ ఉన్న వాటికి ఎలా అయితే రెగ్యులరైజ్ చేస్తున్నామో.. అదే విధంగా పంచగ్రామాల సమస్యను పరిష్కరించాలని నిర్ణయించినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఇక పాత తేదీ ప్రకారం పట్టాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. గాజువాక ప్రాంతంలో గతంలో 301 జీవో ఇవ్వడం వల్ల 2018 నుండి ఈ వ్యవహారం నడుస్తోందని గుర్తు చేశారు. జీవోను సైతం సవరించి వారికి కూడా న్యాయం చేయాలని నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో మిగలిన ప్రాంతాల్లో ఈ తరహా జఠిలమయిన సమస్యలను సైతం పరిష్కరిస్తామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భద్రత, భరోసా వచ్చిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పెట్టుబడిదారులను ఆహ్వానించేలా ఒక సానుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. ఎవరి వల్ల మంచి జరుగుతుందో రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. ఎప్పటినుంచో ఉన్న సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తున్నాం. సింహాచలం పంచగ్రామాల సమస్య కూడా త్వరలోనే పరిష్కారం కాబోతోంది. దాదాపు 500 ఎకరాల భూమిని ప్రత్యామ్నాయంగా ఇచ్చి 12,149 ఇళ్లను రెగ్యులరైజ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. గతంలోలో జీవో నెం.225 ఇచ్చాం. ఎంత భూమి ఆక్రమణకు గురైందో.. దానికి సమానంగా భూమి ఇచ్చేందుకు ఆనాడు నిర్ణయించారు. జీవో రాగానే కొంత మంది కోర్టుకు వెళ్లారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేకపోయింది. సుమారు 12,149 కుటుంబాలకు న్యాయం చేయాలనే ఆలోచన కూడా వైకాపా ప్రభుత్వం చేయలేకపోయింది. సింహాచలం భూములను ఆక్రమించి 12,149 ఇళ్లను నిర్మించుకున్నారు. వాటి క్రమబద్ధీకరణకు గతంలోనూ ప్రయత్నాలు చేశాం. ఇప్పుడు సీఎం చంద్రబాబు నిర్ణయం మేరకు 420 ఎకరాలకు బదులుగా 610 ఎకరాలు సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నాం. దీని రిజిస్ట్రేషన్ విలువ రూ.5,300 కోట్ల వరకూ ఉంది. పెదగంట్యాడ, గాజువాక తదితర ప్రాంతాల్లో సింహాచలం దేవస్థానానికి 610 ఎకరాల భూమి ఇస్తున్నాం. దేవస్థానానికి చందనం చెట్లను పెంచుకునేందుకు అవకాశం ఉన్న చోట భూమి ఇస్తున్నాం. అని వివరించారు. గాజువాకలో ఇనాం భూమిని క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకున్నాం. తెదేపా హయాంలో ఇచ్చిన డీడ్‌ను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే పట్టాలు ఇచ్చి రెండేళ్లలోనే శాశ్వత హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ అంశంపై గురువారం కౌంటర్ దాఖలు చేయబోతున్నాం. కోర్టులో మాకు సానుకూల స్పందన వస్తుందని భావిస్తున్నాం. తీసుకున్న భూమికంటే ఎక్కువ విలువ ఉండేలా.. అందరికీ వెసులుబాటు కలిగించేలా నిర్ణయం తీసుకుంటున్నాం. రానున్న రెండు మూడు నెలల్లో పరిష్కార మార్గం లభిస్తుందని ఆశిస్తున్నాం అని అన్నారు.

## పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**మొదటిపేజీ తరువాయి...**

ఇక ఈ జిల్లాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. మెదక్ -నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి(కాంగ్రెస్) కొనసాగుతున్నారు. మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది. ఎన్నికల షెడ్యూల్ ఇలా ఉంది. నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 3న వెలుబనుండగా, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 10, నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఫిబ్రవరి 13 వరకు ఉంటుంది. పోలింగ్ ఫిబ్రవరి 27 (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు) జరుగుతాయి. ఓట్లను మార్చి 3వ తేదీని లెక్కించి విజేతలను ప్రకటిస్తారు.

అనుమానాలే దీనికి కారణమని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాల్సి ఉంది. కేవలం రాజకీయ కక్ష తీర్చుకునేందుకు వీటిని ఉపయోగిస్తున్నారన్న ఆరోపణల నుంచి బయటపడాలి. ఇప్పటివరకు ఏ ఒక్క కేసులోనూ నిగ్గు తేల్చిన దాఖలాలు లేవు. మద్యం కేసు కావచ్చు..ఇతర అవినీతి కేసులు కావచ్చూ..ఏవీ ముందకు సాగడం లేదు. అంతెందుకు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆరేళ్లయినా నిగ్గు తేల్చలేదు. అందుకే దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పెంచేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఇకపోతే ఢిల్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విమర్శలకు పదను పెడుతున్నారు. బిజెపికి కేజ్రీవాల్ సవాళ్లు విసురుతున్నారు. ఇదే క్రమంలో ఢిల్లీ సిఎం అతిషిపైనా కేసులు తప్పకపోవచ్చన్న ప్రకటన చేశారు. బిజెపి కేసులతో లొంగదీసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. నిజానికి బిజెపి ముందు ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలు తప్ప మరో ఎన్నిక లేదని చెప్పాలి. ఢిల్లీలో మరోమారు అధికారం కోసం కేజ్రీవాల్ చెమటోడుస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే అంత సులభంగా విజయం దక్కక పోవచ్చు. ఆప్‌కు చెందిన అనేకులు పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్, కెసిఆర్ విషయంలో మాత్రం బిజెపి ఎందుకనో వెనకడుగు వేసింది. ఈ ఇద్దరిపైనా అవినీతి ఆరోపణలు చేసినా, పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటికీ బిఆర్ఎస్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారం ఉంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టడంతో పాటు, తెలంగాణలో ఓ ప్రాంతీయ పార్టీ అవసరం ఉందని బిజెపి గుర్తించివుంటుంది. అందుకే బిఆర్ఎస్ అవినీతిపై మాట్లాడినా పెద్దగా పట్టించుకోవడం లేదు. కవిత విసయంలో కూడా కేసు పెద్దగా బలంగా లేదన్న వాదనలు ఉన్నాయి. ఈ కేసులో కేజ్రీవాల్, కవితలు ఇద్దరూ బెయిల్‌పై బయలకు వచ్చారు. అందుకే గత కెస్ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయడంలేదని అంటున్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలో విపక్షాలపై అదేపనిగా కేసులు పెట్టడంతో ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోందని ఇండియా కూటమి బాహాటంగానే విమర్శిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేసుల్లో ఇరికించినా ఆయన మళ్లీ అధికారం చేపట్టగలిగారు. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడిని ఉపయోగించి కేసులు పెడుతున్నారని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించే వారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దర్యాప్తు సంస్థలకు స్వయం ప్రతిపత్తి మాత్రమే దీనికి పరిష్కారం. ఇలా చేయడం వల్ల నిజంగానే తప్పులు చేసిన వారి భరతం పట్టవచ్చు.



( పెండ్యాల రామ్ కుమార్, మంథని ): తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్వతంత్ర సమరయోధులు కర్నె వెంకట కేశవులు. ఈయన రాజకీయ నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జౌలి శాఖ నిరంకుశపాలన గురించి ప్రజలను చైతన్య వంతులను చేయడం, వారి అరాచకాలను మొండిగా ఎదిరించి జాతీయ పతాకాన్ని రెప రెప లాడించి, నాటకాలు, సాహిత్యాలతో ప్రజలను కార్మోకులను చేయడంలో కీలక పాత్ర పోషించాడు.

హైదరాబాద్ రాష్ట్రం భారతదేశం ప్రభుత్వ పాలనలో విలీనమైన తరువాత ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరాడు.కె.వి.కేశవులు 1972, 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గం నుండి పోటీ చేసి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి జౌళి శాఖ సహకార మంత్రిగా పని చేశాడు. 30 జనవరి 2019లో వృద్ధాప్య కారణాలతో హైదరాబాద్ లో మృతి చెందారు.

**తాండూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురికి ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కు) రూపంలో తాండూ ర్ మండలనికి చెందిన పోగుల భీమేష్ లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా,సిరంగి శంకర్ లు చెక్కును అందచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతిప్రజలకు ప్రతి నేల సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు మండలం లో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో తాం డూర్ మండల యూత్ అధ్యక్షుడు పెట్టాం విష్ణు కళ్యాణ్, ఆదాం ఖాన్,ఎగిడి సంతోష్, మహేష్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి అరుణ్,సమ్మిరెడ్డి,నవీన్,శ్రీను,నవీన్,మురళి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందెలా కార్పోరేటర్ల కృషి

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**






**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** తొలి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందెలా కార్పోరేటర్ల కృషి చేశారని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే చందర్ నివాసంలో బి.ఆర్.ఎస్ తాజా మాజీ కార్పోరేటర్లకు అభినందన సత్కారాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టారు. శాలువాలు మెమేంటోలతో సత్కారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రామగుండం కార్పోరేషన్ లో 5 సంవత్సరాల పాటు డివిజన్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రజాప్రతినిధులు ఎంతగానో పనిచేశారన్నారు. తోలి సిఎం కేసీఆర్ బంగారు తెలంగాణ భాగస్వామ్యం కావడం, మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ పట్టణ ప్రగతిలో డివిజన్ అభివృద్ధి చేపట్టడం జరిగుందన్నారు. ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ రోడ్ల నిర్మాణం అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టి ప్రజల మన్ననలు పోందరన్నారు. రాబోవు కాలంలో మరింత ఉజ్వలమైన భవిష్యత్తు ఎన్నికల్లో ప్రజలు తిరిగి అవకాశం కల్పించాలన్నారు.

పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ బోడ్డు రజిత రవీందర్ జంజర్ల మౌనిక జె.వి.రాజు రాకం లత దామ్మెదర్ రమణ రెడ్డి కల్వచర్ల కృష్ణ వేణి భూమయ్య కన్నూరి సతీశ్ కుమార్ శ్రీనివాస్ బాదె అంజలి గాదం విజయ నందు కో ఆప్షన్ సభ్యులు రఫీక్ వంగ శ్రీనివాస్ గౌడ్ తస్లీమభాను జహిద్ పాషా మాజీ ఎంపిటి లు కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి శ్రీవాణీ కిరణ్ హాతీక్ నాయకులు నారాయణదాసు మారుతి చల్లా రవీందర్ రెడ్డి అచ్చే వేణు సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ టీచర్ అంత్యక్రియలకు 20వేలు అందించిన సీ డి పీ ఓ



**నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** నర్సంపేట ప్రాజెక్టు నల్లబెల్లి మండల పరిధిలోని రేలకుంట -2 అంగన్వాడి టీచర్ నిర్మల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మరణించడంతో ఆమె అంత్యక్రియలకు సీ డి పీ ఓ మధురిమ 20వేల చెక్కును అందించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా సి డి పి ఓ మాట్లాడుతూ, నిర్మల అంగన్వాడీ టీచర్ గా సేవలందిస్తూ అనారోగ్య సమస్యలతో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. అంగన్వాడీ టీచర్ గా ఆమె అందించిన సేవలు మరువలేనివని,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో యుడిసీ రెహమాన్, సూపర్వైజర్స్ అరుణ, ఝాన్సీ రాణి,అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, అంగన్వాడీ టీచర్స్ సునీత, సుజాత, స్వరూప, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలు కల్పించాం



**జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం బాగా చదవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులకు సూచించారు. బుధవారం గణపురం కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు బాగా చదువి మంచి గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. వంటగదిని పరిశీలించారు. వంట సామాగ్రిని విద్యార్థుల కోసం వండిన పదార్థాలను పరిశీలించారు. పాఠశాలలో నిలువచేసిన వంట సామాగ్రిని తనిఖీ చేసి సరిపడా వస్తువులు ఉన్నాయా లేదా వంట కోసం ఉపయోగపడే సామాగ్రి అవసరం ఉందా అని ఎస్ఓ లావణ్యను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చలికాలంలో అన్ని సంక్షేమ వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన గీజర్ లు పనిచేస్తున్నాయా లేదా దుప్పట్లు సరిపడా ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో మరుగుదొడ్లు, స్నానాల గదులు పాతబడిపోవడం

**బాగా చదువుకోవాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

వల్ల విద్యార్థినిలకు ఇబ్బంది ఎదురవుతుందని అదేవిధంగా లో వోల్టేజీ సమస్య ఉందని, మిషన్ భగీరథ నీరు రావడంలేదని ఎస్ఓ లావణ్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు ఇచ్చారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పాఠశాలలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తమకు దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా అంచనాలు తయారు చేపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి పడి చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పాఠశాలలోని సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తేవాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని డిఈఓను ఆదేశించారు. అనంతరం కుందూరుపల్లి ఎంపీపీఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజేందర్, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, గిర్దావర్ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కళ్ళల్లో కన్నీళ్లు చూడొద్దు

## దొండపాటి రమేష్..




**ఖమ్మం యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** వ్యవసాయంలో రైతుల కళ్ళల్లో కన్నీరు పెట్టనీకుండా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు రాత్రి పరిటాల భద్రయ్య అధ్యక్షతన జరిగిన చిన్న మునగాల గ్రామ శాఖ రైతు సంఘం మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు చాలామంది రైతులు పట్టాలు రాక సాదా కాగితాల మీదనే ఉన్నారని ప్రభుత్వం తక్షణమే భూ సమగ్ర సర్వే నిర్వహించి సాదాభైనాల ద్వారా భూమి సాగులో ఉండి పంటలు పండించుకున్న రైతులకు పట్టా పుస్తకాలు ఇవ్వాలని వారు కోరారు పంటలు నిలవ కోసం గ్రామాల్లో గోదా ములు నిర్మించాలని పంట పొలాలకు పోవుటకు రహదారులు అభివృ ద్ధి చేయాలని సహకార సంఘాల ద్వారా ప్రతి రైతు కుటుంబానికి ఆరోగ్య భద్రతకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభు త్వాన్ని కోరారుఈ మహాసభలో రైతుసంఘ నాయకులు పాప కంటి సుదర్శన్ మోహన్ రావు జయరాజు నాగవరపు భద్రయ్య రమేష్ రాజారత్నం తదితరులు పాల్గొన్నారు చిన్న మునగాల రైతు సంఘం అధ్యక్షులుగా పాప కంటి సోంసన్ కార్యదర్శిగా పరిటాల భద్రయ్య తో పాటు 11మందిని కమిటీ సభ్యులుగా మహాసభ లో ఎన్నుకున్నారు

# మంత్రి శ్రీధర్ బాబు చొరువతో నిధులు మంజూరు

**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చోరువతో మంథని నియోజకవర్గంలోని వివిధ మండలాలలో టీజీఎస్ ఎన్పీడీసీఎల్ మరమ్మత్తులు, అభివృద్ధి పనులు కోసం రూ 47.15 లక్షల నిధులు మంజూరు అయినట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. మంథని మండలంలోని శ్రీపాద కాలనీకి రూ 2.5 లక్షలు, ముత్తారం మండలంలోని మచ్చుపేటకు (బగుల్ల గుట్ట)రూ 12 లక్షలు, కమాన్ పూర్ మండలంలోని రొంపికుంటకు రూ 9.5 లక్షలు, రామగిరి మండలంలోని రాజాపూర్ కు రూ 5.40 లక్షలు, లద్నాపూర్ కు రూ 6.30 లక్షలు, గొల్లపల్లి కి రూ 1.70 లక్షలు, సుందిళ్లకు రూ 3.5 లక్షలు, రామయపల్లికి రూ 4.16 లక్ల నిధులు మంజూరైనట్లు ఆయన వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న శ్రీధర్ బాబుకు నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో చేపట్టనున్న పనులను త్వరలోనే ప్రారంభించినట్లు వివరించారు.

# రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం



**పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు. బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా వైద్యారోగశాఖ అధికారి ఆదేశాల మేరకు వైద్య అధికారులు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమిటీ పరీక్ష శిబిరంలో వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో 60 మందికి సాధారణ వైద్య పరీక్షలు, 51 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 39 మందికి దృష్టి దోషాలను గుర్తించి కంటి అద్దాలకు సిఫార్సు చేశారని తెలిపారు. అలాగే టెరిజీయం కు మరో ఇద్దరిని సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, ఆప్తాల్మిక్ అధికారులు అజయ్ కుమార్, సమ్మయ్య, నర్సింగ్, షర్మిల, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: వరంగల్ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఫిబ్రవరి 2న జరిగే బిసి గర్జన సభను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసి ఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో బుధవారం ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం పై ఉన్న బీసీలు రాజకీయ, ఆర్థిక, విద్యాపరంగా, సిని రంగంలో బీసీలు అణచివేతకు గురవుతున్నారని తక్కువ శాతం అగ్ర కులాలు పెత్తనం చెలాయిస్తూ బీసీ ఓట్లను పావులుగా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిన కానీ వెనుకబడిన వర్గాల జీవితంలో మార్పు లేదని అగ్రకుల పేద విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యుసి రిజర్వేషన్ ను వర్తింపజేయడం వలన బీసీ విద్యార్థులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం లో రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని పూర్తిస్థాయిలో ఏ ఒక్క హామీను కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. బీసీ ప్రధాని ఉండి కూడా బీసీలను కు న్యాయం జరగడం లేదని వాపోయారు. బీసీలను ద్రోహం చేస్తున్న పార్టీల వైఖరిని ఎండగట్టి బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా చైతన్యం తీసుకొస్తామని చెప్పారు. బీసీ మహా గర్జనకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ మేధావులు, బీసీ సంఘాల నాయకులు హాజరవుతున్నారని పార్టీలకతీతంగా బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగస్వామి, చాంద్ పాషా, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, గండమల్ల వెంకన్న, మామిడి శోభన్, జానకీరాములు, వల్లాల బుచ్చయ్య, సుమన్, విజయ్, కోటేష్, బూర కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వాసవి మాతకు మహా అభిషేకం



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాలను పురస్కరించుకొని బుధవారం దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహానికి వివిధ రకాల పండ్ల రసాలతో ఘనంగా అభిషేకము నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభిషేక కార్యక్రమంలో పాల్గొని భక్తిపారవశంతో కొంతమంది భక్తులు పూనకాలతో ఊగిపోయారు. అంతకుముందు 108 కలశాలతో పంచామృతాలతో పట్టణంలో పెద్ద ఎత్తున మహిళలు వాసవి మాత మాల ధారణ స్వాములు కోలాటాలతో ఊరేగింపుగా శోభయాత్ర నిర్వహించి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో వాసవి దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, వాసవి మాలాధారణ నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్, కల కోట లక్ష్మయ్య మాట్లాడుతూ నేడు గురువారం సాయంత్రం మూడు గంటలకు వాసవి దేవాలయం నుండి బెంగళూరుకు చెందిన రాండోల్ బృందం తో పాటు, కోలాటాలతో పెద్ద ఎత్తున సూర్యాపేటలో మొట్టమొదటిసారిగా కానీ విని ఎరుగని రీతిలో శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు భక్తులు పెద్ద ఎత్తున శోభయాత్రలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు. ఈనెల 31న వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకం తో పాటు హెూమం, ఒడిబియ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, సింగిరి కొండ రవీందర్ ,తోట శ్యాంప్రసాద్, పోలా రాధాకృష్ణ, వెంపటి శబరినాథ్,ఈగ దయాకర్, బిక్కుమల్ల కృష్ణ, నూక రవిశంకర్, మంచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దు

### -లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

### -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారుల ఎంపిక ఏ ప్రాతిపదికన నిర్వహించారని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్,ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో అమలులో ఉన్న ఉపాధి హామీ పథకం నిర్వహణ విషయంలో ఉపాధి హామీ సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారుల ఎంపిక ఏ ప్రాతిపదికన నిర్వహించారంటూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ లోని ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరయ్యే ఇంటి నమూనా నిర్మాణం చేపట్టి, 40 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నమూనాను చూసి నియోజకవర్గ ప్రజలు ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన పెంచుకుంటారని అన్నారు.పథకాల అమలులో ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా అధికారులు ఎలాంటి తప్పిదాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిజమైన అర్హులకు పథకాలు లబ్ధి చేకూరేలా అధికారులు పారదర్శకత పాటించాలని కోరారు. సమీక్ష సమావేశంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మండల పరిషత్ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హత్యకు గురైన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి కృష్ణ, పిల్లలమర్రి గ్రామానికి చెందిన కోట్ల నవీన్ ల మధ్య ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. దీంతో కృష్ణ తరచూ నవిన్ ఇంటికి వెళ్ళేవాడు. ఈ క్రమములో నవీన్ చెల్లెలు భార్గవి, బంటి ప్రేమించుకున్నారు. భార్గవి కుటుంబ సబ్యులు వీరి ప్రేమను అంగీకరించలేదు. దీంతో ఇరువురు కుటుంబ సబ్యులకు తెలియకుండా వివాహము చేసుకున్నారు. ఇది భార్గవి కుటుంబ సభ్యులకు ఇష్టం లేదు.దీంతో వారు కృష్ణను అంతం చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు.ఇందులో భాగంగా తాళ్లగడ్డకు చెందిన బైరు మహేశ్ తో పాటు నల్గొండకు చెందిన మరో యువకుడు నువ్వుల సాయి చరణ్ సాయం తీసుకున్నారు. ప్లాన్ లో భాగంగానే కొన్నాళ్లుగా కృష్ణతో నిందితుడు బైరు మహేశ్ స్నేహం చేస్తున్నట్లు నటించాడు. ఈ పథకాన్ని ఈ నెల 19వ తేదీన అమలు చేయాలని చూసినప్పటికీ సాధ్యం కాలేదు. మరోసారి ప్రయత్నించి విఫలం అయ్యారు. ఈ క్రమంలో ఈ నెల 26 న ఆదివారం రాత్రి హత్యకు పాల్పడ్డారు. ఇందుకు గాను 26 వతేదీ సుమారు 4.40 గంటల సమయములో మహేశ్ అనే నింధితుడు హత్యకు గురైన కృష్ణ కు ఫోన్ చేసి చేసి పని ఉన్నది రమ్మని చెప్పినాడు. బంటి వస్తున్నాను అని చెప్పగానే, పథకం ప్రకారం మహేశ్ వెంటనే నవీన్ కు ఫోన్ చేసి మేము వస్తున్నం, అలర్ట్ గా ఉండమని చెప్పినాడు. బంటి తన స్కూటి పై మహేశ్ ఇంటి ముందుకు రాగా మహేశ్ బంటి స్కూటి ఎక్కి ఇద్దరు పార్టీకి కావాల్సిన డ్రింక్స్, తినుబండారాలు కొనుక్కొని సూర్యాపేటలోని జనగామ క్రాస్రోడ్డు సమీపం లోని మహేశ్ వ్యవసాయ భూమి వద్ద కు చేరుకున్నారు. మహేశ్ మద్యం తాగగా, కృష్ణ కూల్ డ్రింక్ తాగాడు. ఆ రోజు సాయంత్రం అక్కడ సుమారు 3-4 గంటల సేపు కూర్చున్నారు. మహేశ్ కొద్ది దూరము వెళ్ళి నవీన్ కు ఫోన్ చేసి, నేను బంటి మెడ అందుకోగానే వారిని రమ్మని చెప్పినాడు. ఇంటికి వెళుదామని బంటి స్కూటర్ స్టార్ట్ చేయగా, మహేశ్ స్కూటర్ వెనకాల ఎక్కి కూర్చున్నాడు.బంటి స్కూటర్ కదిలిస్తుండగా మహేశ్ బంటి మెడకు చుట్టూ చేయి వేసి గొంతు నొక్కి గట్టిగా పట్టుకున్నాడు. అప్పటికే అక్కడ కంప్లచెట్లలో దాక్కున్న నవీన్, వంశీలు పరిగెత్తుకుంటూ వచ్చారు.వెంటనే బంటి కాళ్ళు వంశీ పట్టుకోగా, నవీన్ కూడా బంటి గొంతు పట్టికొని వత్తినాడు. కొట్టి చనిపోయినాడని నిర్ధారించుకున్న తరువాత నవీన్ తన ఎర్టీగ కారులో ఉన్న ఒక ప్లాస్టిక్ పెద్ద బస్తా లో బంటి శవాన్ని వేసి, తాడుతో మూట కట్టి, కారు వెనుక డిక్కీలో వేశారు. నవీన్, వంశీలు బంటి శవాన్ని పాత సూర్యాపేట లో బంధువుల ఇంటిలో ఉన్న తమ నాయనమ్మ బుచ్చమ్మ కు చూయించారు.అక్కడి నుంచి నల్గొండలో ఉన్న తన ఫ్రెండ్ సాయి చరణ్ వద్దకు వెళ్ళి శవాన్ని చూపెట్టేందుకు కారులో వెళ్లారు. చరణ్ ను కారు వద్దకు తీసుకొని వచ్చి బంటి శవము మూటను చూపించారు. వెంటనే చరణ్ భయంతో కారు దిగి వెళ్ళినాడు. అక్కడి నుండి వారు కారులో తిరిగి సూర్యాపేటకు వెళ్లే దారిలో పాత సూర్యాపేటకు వెళ్ళి నాయనమ్మ కోట్ల బుచ్చమ్మను,



వంశిని లేపారు. బంటి స్కూటటర్ వంశీ తీసుకొని కారు వెనుక నుండి రాగా మళ్ళీ పిల్లలమర్రి గ్రామ శివారులో గల చెర్వు కట్ట చివరలో మూసి కెనాల్ ప్రక్కన బంటి మృతదేహాని పడేశారు.అనంతరం వారు అక్కడి నుండి పాత సూర్యాపేటకు వెళ్ళి అక్కడ కోట్ల బుచ్చమ్మ ఉన్న వారి బందువు ఇంట్లో ముగ్గురు పడుకున్నారు. తరువాత అక్కడి నుండి కారులో మహేష్, నవిన్, వంశీలు హైద్రాబాద్ కు వెళ్ళి అక్కడ ఉండి 28 వ తేది రాత్రి పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి రావడం జరిగింది. సమాచారం అందుకొని బుధవారం ఉదయము పోలీస్ లు వారిని అరెస్టు చేశారు. వీరి నుండి హత్యకు ఉపయోగించిన ఎర్టిగా కారు, ఒక కత్తి, 5 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై ఎస్సి, ఎస్టీ యట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. నింధితుల గత నేర చరిత్ర ఉంది.ఇందులో కోట్ల నవీన్ సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో నాలుగు పాత కేసులలో ముద్దాయి గా ఉన్నాడు. అదేవిధంగా బైరు మహేశ్ టౌన్ పిఎస్ పరిధిలో తొమ్మిది పాత కేసులలో ముద్దాయి గా ఉన్నాడు. అదేవిధంగా టౌన్ పి.యస్ యందు రౌడీ షీట్ వుంది. కోట్ల సైదులు సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో ఒక పాత కేసులో ముద్దాయి గా ఉన్నాడు. కోట్ల వంశి సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో మూడు పాత కేసులలో ముద్దాయి గా ఉన్నాడు.కోట్ల బుచ్చమ్మ కు సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో రెండు పాత కేసులలో ముద్దాయి గా ఉన్నది. నువ్వుల సాయిచరణ్ నల్లగొండ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక పాత కేసులో ముద్దాయి గా ఉన్నాడు. ఇక హత్యకు గురైన కృష్ణ పై కూడా 3 కేసులు ఉన్నాయి. కులాంతర వివాహం నేపథ్యంలో ఇరు కుటుంభాలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని యస్పీ తెలిపారు. అమ్మాయి తరుపు కుటుంబ సబ్యులు మనసులో పెట్టుకుని ప్లాన్ ప్రకారం హత్యచేశారని పేర్కొన్నారు. సోదరులైన కోట్ల నవీన్, వంశీ లు స్నేహితుడైన బైరు మహేష్ తో కలిసి హత్య కు పాల్పడ్డారని చెప్పారు. అమ్మాయి సోదరులైన కోట్ల నవీన్, వంశీ, తండ్రి సైదులు, నాయనమ్మ బుచ్చమ్మ, స్నేహితుడైన మహేష్, సాయి చరణ్ లను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. హత్యలో ఇంకా ఎవరైనా ఉంటే దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. ఇలాంటి వాటికి ఎవ్వరూ పాల్పడవద్దని ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాల చేసుకుంటే పోలీసు వద్దకు రావాలని సూచించారు. ఇబ్బంది పెట్టె వారు ఉంటే పోలీసులకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి చర్యల వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఎస్పి అన్నారు.ఈ సమావేశంలో డిఎస్పీ రవి, సిఐ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లగొండలో కేటీఆర్ రైతుధర్నా ఒక డ్రామా



నల్లగొండ, యాదార్థవాది ప్రతినిధి, జనవరి 29: నల్లగొండలోని రైతుధర్నాలో కేటీఆర్ దగుల్బాజీ మాటలు మాట్లాడారని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ విమర్శించారు. బుధవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించిందని ధ్వజమెత్తారు. కెసిఆర్ గడీల పాలన సాగించాడని, ఏ ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వకుండా మోసం చేసిందని, ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రాన్ని తండ్రి, కొడుకులు అందినకాడికి దోచుకున్నారని విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత పిచ్చి పట్టినట్లుగా మాట్లాడుతున్నారని, గతంలో ప్రజలు, రైతుల సమస్యల కోసం ధర్నాలు చేస్తే ధర్నా చౌకాను ఎత్తివేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. పది సంవత్సరాల కాలంలో అన్ని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని, దోచుకున్నారని విమర్శించారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా కేటీఆర్ నల్లగొండకు వచ్చి ప్రగల్భాలు పలుకుతున్నాడని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్య కోసం పోరాటం చేశాడని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని, మంత్రులను విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుందని, ఇటీవల గ్రామ సభలలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు జగదీశ్ రెడ్డి జిల్లా అభివృద్ధికి చేసింది ఏమీ లేదని అన్నారు. పార్టీ కడవలు వేర్వేరుగా కనిపిస్తున్నప్పటికీ బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒక్కటేనని, ఇప్పటికైనా కేటీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలని, లేనిపక్షంలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో కేటీఆర్ రైతుధర్నా ఒక డ్రామా నల్లగొండ గడ్డ కోమటిరెడ్డి అడ్డా అని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ నేతలకు సమస్యలు గుర్తుకొస్తున్నాయని, కెసిఆర్ దేవరకొండకు వచ్చినప్పుడు సొరంగం మార్గాన్ని కుర్చీ వేసుకొని పూర్తి చేస్తానని, డిండి ప్రాజెక్టును పూర్తి చేసి దేవరకొండను సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి ఫ్లోరైడ్ రక్కసి నుంచి విముక్తి చేస్తానని, నాగార్జునసాగర్ ఉప ఎన్నికలలో నెల్లికల్ ఎత్తిపోతల పథకం హామీ ఇచ్చి మోసం చేసిరని, తెలంగాణ రాష్ట్రంలో 2 లక్షల 10 వేల ఎకరాలకు 11 విడతలు ప్లాట్లకు, గుట్టలకు రైతుబంధు ఇచ్చారని తెలిపారు. నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నల్లగొండను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని చెప్పిన కేసీఆర్ ఇక్కడి ప్రజలను నిలువునా మోసం చేశాడని, నల్లగొండలో రైతు మహా ధర్నా పేరుతో కొత్త డ్రామాకు తెర తీశారని, నల్లగొండలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు శిలాఫలకాలకే పరిమితమయ్యాయి తప్ప అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. అధికారంలో ఉన్నప్పుడు దొరల పాలన సాగించిన కెసిఆర్, కేటీఆర్ మాటలను ప్రజలు ఇప్పుడు ఎవరు నమ్మడం లేదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి శ్రీనివాస్, ఇబ్రహీం, జూలకంటి సైదిరెడ్డి, పిల్లి రమేష్ యాదవ్, కత్తుల కోటి,వజ్జ రమేష్ యాదవ్, కిన్నెర అంజి , గురిజ వెంకన్న, జానీ యాదవ్, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, పెరిక హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో మమేకమైన ఎమ్మెల్యే

### -జాతర ఏర్పాట్లపై అసంతృప్తి వ్యక్తం చేసినా కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: సిద్దిపేట జిల్లా కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.. అనంతరం జాతరకు వచ్చిన భక్తులకు అభివాదం చేస్తూ..భక్తులతో ముచ్చటించారు.. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఅర్ ప్రభుత్వంలో పది సంవ్సరాలపాటు సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని ప్రసిద్ధి చెందిన కూడవెల్లి రామలింగేశ్వర జాతరను ఘనంగా నిరహించామని ప్రజా పాలనలో జాతర ఏర్పాట్లు చేయడంతో విఫలమైందని అన్నారు. జాతరకు లక్షలాది ప్రజలు వస్తారని వారికి సరైన సౌకర్యాలు కల్పించడం లో ప్రభుత్వం విఫలం అయ్యింది పోలీస్ శాఖ పూర్తిగా భద్రత ఏర్పాట్లు చేయలేదని, చిన్న పిల్లలు తప్పిపోయిన, తొక్కిసలాట జరిగిన, ఏదైనా ప్రమాదం జరిగిన ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదన్నారు. సిద్దిపేట పోలిస్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ జాతరలో ఉండి ఏర్పాట్లు పరిశీలించాలి గాని, సిద్దిపేట లో ఉంటే ఇక్కడ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని, ఎంతో ఘనమైన చరిత్ర కలిగినా కూడవెల్లి రామలింగేశ్వర స్వామి జాతరలో భక్తుల భద్రత పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి తో వ్యవహారించలేదని అన్నారు. ఎమ్మెల్యే తోపాటు జిల్లా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వహించిన అనంతరం రేణుకా ఎల్లమ్మ దేవికి ముక్కుపుడక సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు చాలా



మహిమాన్వితమైన రోజు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని నదులు, వాగులు లో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి, ఇష్టదైవం ని దర్శించుకొని ప్రార్థనలు చేస్తారని, ఎల్లమ్మ తల్లి దయతో దుబ్బాక నియోజకవర్గం ప్రజలంతా సంతోషంగా సుభిక్షంగా ఉండాలని తల్లిని వేడుకున్నానని తెలిపారు. కూడవేల్లి ప్రాంతంలో కూడా ఈరోజు భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మల్లన్న సాగర్ ద్వారా నీటిని విడుదల చేయించడం జరిగిందన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోని దర్శనాలు చేసుకోవాలని పోలీసు ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వెంకట్రావుపేట జాతర



దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తొగుట మండలంలోని వెంకట్రావుపేట లో జరిగిన వెంకటేశ్వర స్వామి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాఘఅమావాస్య సందర్బంగా ఏటా ఇక్కడ జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుందని, వెంకటేశ్వర స్వామి జాతర కోసం వేలాది మంది భక్తులు తరలి రావడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ సీలివెరీ రాంరెడ్డి, వెంకటేషం, తోగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి, నాయకులు ఎన్న%శీ% భూపాల్ రెడ్డి.పంది రాజు, బెజ్జనబోయిన అనిల్.రాములు గ్రామ పార్టీ అధ్యక్షులు ఒళపు నారాయణ, మండల అధ్యక్షులు ప్రవీణ్, జంగాపల్లి ఆంజనేయులు, బరేంకల స్వామి, పంది నాగరాజు, కలేపు రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ షఫీ, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ వేగంగా పూర్తి చేయాలి



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: జిల్లాలోని రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ల డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ సంభందించిన డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణ ప్రక్రియ గూర్చి ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిజర్వాయర్ కెనాల్ గురించి పూర్తి వివరాలను కలెక్టర్ కు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి నీటిని పంపిణీ ప్రక్రియ కు సంబంధించిన మెజర్ కెనాల్ పనులు దాదాపు పూర్తయిన మైనర్ మరియు సబ్ మైనర్ కెనాల్ యొక్క భూసేకరణ ప్రక్రియ పూర్తి అయుతే జిల్లాలో ఆయకట్టు గణనీయంగా పెరిగే ఆస్కారం ఉందని తెలిపారు. భూసేకరణ అనేది ఆయా గ్రామాల్లో ఒక్కో కారణం చేత అడ్డంకులు ఎదురవుతున్నందున్న అన్ని విషయాలను నోట్ చేసుకుని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు పీల్డులో ఒక ప్రక్కా ప్రణాలికతో వెళ్లాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కెనాన్ నిర్మించేందుకు కావలసిన భూసేకరణ వివిధ మండలాల వారీగా మండల రెవెన్యూ, ఇరిగేషన్ ఒక టీం గా ఏర్పడి ఆయా గ్రామాల్లో కాలువల భూసేకరణ వేగవంతంగా జరపాలి. కాలువలో వల్ల జరిగే ప్రయోజనాలను వివరిస్తూ భూసేకరణ జరపాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ల్యాండ్ ఆక్యువెషన్) గీత, ఆర్డిఓ సదానందం, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 100 ఆస్తి పన్ను వసూలు చేయాలి

రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: మున్సిపాలిటీలలో ప్రతి ఒక్క అధికారి తన విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సిరిసిల్ల మున్సిపాల్టీల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్సిపాలిటీ లలో పని చేస్తున్న సిబ్బంది, అధికారుల వివరాలు, వారు నిర్వహిస్తున్న విధులు, సానిటరీ డోర్ కలెక్షన్ , ఎన్ని చెత్త బుట్టలు పంపిణీ చేసారు, వాహనాలు వివరాలు, వర్కింగ్ నాన్ వర్కింగ్, ట్రెడ్ లైసెన్సు లు, వాటి ఆదాయ వివరాలు బిల్డింగ్ పెర్మిషన్స్, వి.ఎల్.టి, ఆస్తి పన్ను వసూళ్లు, స్లీపింగ్ యంత్రాలు, వాటర్ ట్యాంక్ ,డోజేర్స్, బ్లేడ్స్,వర్మి కాంపోస్ట్, ఎస్.టి.పి ప్లాంట్ పని తీరు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, మున్సిపాలిటీ సిబ్బంది కి అనుమతి లేనిదే సెలవులు మంజూరు చేయరాదని అన్నారు. సిరిసిల్ల పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ప్రతి రోజూ ఉదయం పారిశుధ్య సిబ్బంది హాజరు అటెండెన్స్ పక్కాగా నమోదు జరగాలని, ప్రతి రోజూ చెత్త సేకరణ పకడ్బందీగా చేయాలని అన్నారు.

# హెచ్.యూ.జే కు సుధీర్ఘ చరిత్ర ఉంది

## -మీడియా డైరీ ఆవిష్కరణలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ సుదీర్ఘ చరిత్ర కలిగి ఉందని, ఎందరో సీనియర్ పాత్రికేయులు ఈ సంఘంలో బాధ్యులుగా కొనసాగి, జర్నలిస్టులకు విశిష్ట సేవలందించిన జ్ఞాపకం ఉందని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు కొనియాడారు. సమగ్ర మీడియా సమాచారంతో ప్రతి ఏటా జనవరి నెలలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్.యూ.జే ) సంఘ ఆనవాయితీగా డైరీని ఆవిష్కరిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 2025 మీడియా డైరీని మంగళవారం హెచ్.యూ.జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, టియుడబ్ల్యూజే అధ్యక్షులు కె.విరాహత్ అలీ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ,ఎమ్మెల్సీ బలమూర్ వెంకట్, కార్పొరేషన్ చైర్మన్ ఫహీమ్ ఖురేషి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే)ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, టియుడబ్ల్యూజే కార్యదర్శి వరకాల యాదగిరి, హెచ్ యూ జే కార్యదర్శి అబ్దుల్ హమీద్ షౌకత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌస్ మోహియుద్దీన్, అనీల్, హెచ్.యూ.జే ఉపాధ్యక్షుడు ఇబ్రహీం తదితరులు హాజరయ్యారు.

# సిపిఆర్ ట్రైనింగ్ లో జిల్లా కలెక్టర్

జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29:జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ ట్రైనింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్.. బుధవారం రోజున జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 74 హాట్ స్పాట్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, యాక్సిడెంట్ అయిన తరువాత చాలా మంది భయపడతారని కానీ ఆ సమయంలో ధైర్యంతో ముందుకు వెళ్ళి ఒక ప్రాణం కాపాడితే వాళ్లు జీవితాంతం మిమ్మల్ని మర్చిపోరని తెలియజేశారు. మనిషి ప్రాణం చాలా విలువైనదని ఆపద సమయంలో ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ ట్రైనింగ్ తీసుకొని అత్యవసర సమయంలో ఉపయోగించుకోవాలని కార్యక్రమానికి వచ్చిన సోషల్ సర్వీస్ రెస్పాండ్ సభ్యులకు తెలియజేశారు.



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: ప్రసిద్ధి చెందిన ప్రతాపరుద్ర సింగరాయ జాతర సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో కూరెళ్ల తంగేళ్లపల్లి గుండారెడ్డిపల్లి గ్రామాల పసర ప్రాంతాల కొండలలో బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ సంవత్సరం జాతరకు గతం కంటే అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకోవడం ప్రత్యేకతను సంతరించుకున్నా డు. ఓరుగల్లును పరిపాలించిన కాకతీయు ప్రతాపరుద్రుడు మండలంలోని తూర్పు నుండి పడమర దిశగా ప్రవహిస్తున్న మోయతుమ్మెద వాగుపై భారీ చెరువును నిర్మించడానికి స్థలాన్ని పరిశీలించడానికి తన ఆస్థానంలోని సింగరాయుడు అనే వాస్తుశిల్పిని పంపించాడు కొండపై పూర్వకాలంలో గుహలో వెలసిన లక్ష్మీనరసింహస్వామిని దర్శించకున్న అనంతరం సింగరాయ అక్కడి ప్రదేశాల్ని పరిశీలిస్తూ ఎతైన కొండలు దట్టమైన అడవి మధ్యలో నుండి తూర్పు నుండి పడమర దిశగా ప్రవహించే మోయతుమ్మెద వాగు చూడముచ్చటైన ప్రకృతి అందానికి ముదుడై అక్కడే తపస్సు చేసుకుంటూ ఉండిపోయాడు. అందుకే ఈ ప్రదేశానికి ఓరుగల్లులు పాలిస్తున్న ప్రతాపరుద్రుని పేరు కలుపుకొని ప్రతాపరుద్ర సింగరాయ జాతర అని ఈ ప్రదేశానికి పేరు వచ్చింది సింగరాయడి కాలం నుంచే ఇక్కడ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ప్రతి ఏటా పుష్య బహుళ అమావాస్య (మాఘ అమావాస్య) రోజు జాతర వైభవంగా జరుగుతుంది. పడమర దిశగా నదీ ప్రవాహం ఉన్నందున కొండ కోనల్లో చెట్ల మధ్యలో నుంచి ఆయుర్వేద వనమూలికలతో ప్రవహిస్తున్న ఈ నదిలో స్నానం చేస్తే శరీర రుగ్మతలు తొలగి ఆరోగ్యంగా ఉంటారని ప్రసిద్ధి, అడవి లో కాలినడక కొండగుహాలో కొలువుదీరిన



లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. స్వామిని రాష్ట్రంలోని పలు జిల్లాల నుండే కాక మహారాష్ట్రలోని ముంబయి, షోలాపూర్, పూనే, బివాండీ, కర్ణాటక బీదర్ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. ఇక్కడ శాఖాహార వంటలు వంకాయ టమాట చిక్కుడుకాయ చెమట ప్రత్యేకతను సంతరించుకున్నాయి, ఆలయాల్లో జరిగే జాతరలు సాధారణంగా రెండుమూడు రోజులు కొనసాగుతాయి. కానీ సింగరాయ జాతర ఇందుకు భిన్నంగా కేవలం ఒక్కరోజు సూర్యాస్తమయం తర్వాత తరువాత స్వామికి తలనొప్పి వస్తుందని భక్తులు దర్శనం చేసుకోరు. రాత్రి వరకు ఆ ప్రాంతం నుంచి అందరూ వెళ్లిపోతారు. ఆలయ పరిసరాల్లో మద్యం, మాంసం తీసుకోవడం పాపమని భక్తులు నమ్ముతారు. అందుకే జాతరకు వచ్చిన భక్తులు వాగు ఒడ్డున శాఖాహార వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేస్తారు. కోహెడ మండలం కూరెళ్ల, తంగళ్లపల్లి, బస్వాపూర్, గుండారెడ్డిపల్లి గ్రామాల శివార్ల మధ్యలో గుట్టల్లో ఆలయం ఉంటుంది. బస్వాపూర్, కూరెళ్ల, తంగళ్లపల్లి, గుండరెడ్డిపల్లి గ్రామాల నుంచి వేర్వేరుగా ఆలయానికి దారులున్నాయి. ఎటునుంచి వచ్చినా రెండు కిలోమీటర్లు నడవాల్సి ఉంటుంది. కూరెల్ల గ్రామ పంచాయతీ తంగళ్ళపల్లి గ్రామపంచాయతీ ల మధ్యన వివాదాలు ఉన్నందున ఈసారి జాతరను ప్రభుత్వమే కొనసాగించింది. లక్ష్మీనరసింహస్వామి వెలసిన గుహను సన్యాసుల మఠంగా పిలుస్తారు. కూరెళ్ల నుంచి స్వామిని దర్శించుకునేందుకు వచ్చేదారిలో ఆంజనేయుడు, కాలభైరవుడి విగ్రహాలు కనిపిస్తాయి. ఆలయం చుట్టుపక్కల ప్రాచీన చరిత్రకు సంబంధించిన అనేక ఆనవాళ్లు లభించాయి. ఆదిమ మానవుడి ఆవాసాల ఆనవాళ్లను పరిశోధకులు గుర్తించారు. బౌద్ధ మతానికి సంబంధించిన చతుర్ముఖబ్రహ్మ విగ్రహం, గాజు పరిశ్రమ అవశేషాలు, రాకాసిగూళ్లు బృహత్ శిలాయుగపు సమాధులు కనిపిస్తాయి. వీటి ఆధారంగా మోయతుమ్మెద వాగు పరీవాహక ప్రాంతంలో వేల సంవత్సరాలుగా మానవుడు జీవనం సాగించనట్టు చరిత్రకారలు నిర్ధారించారు.

# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: రాష్ట ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉంది కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు బుధవారం మెదక్ పట్టణంలో మహిళా స్త్రీ శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో టీఎన్జీవోస్ భవనంలో ఏర్పాటుచేసిన దివ్యాంగుల కొరకు ఉచిత బ్యాటరీ ట్రైసైకిల్ ఎంపిక మరియు కృత్రిమ అవయవాల కొలతల శిబిరము జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు . ముందుగా వైద్య శిబిరాన్ని సందర్శించి దివ్యాంగుల వైకల్యానికి అనుగుణంగా వివిధ పరికరాల పంపిణీకి ముందుకు వచ్చిన అలీమ్ కో స్వచ్ఛంద సంస్థ సేవలను కొనియాడారు. దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చే విధంగా చర్య తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలిమ్ కో స్వచ్ఛంద సంస్థ దివ్యాంగుల వైకల్యాలు బట్టి వారికి వివిధ పరికరాలు అందించడం కొరకు ముందుకు రావడం జరిగింది అన్నారు దివ్యాంగుల వైకల్యాలను ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వారికి అనుకూలంగా పరికరాలు అందించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని వివరించారు వినికిడి లోపం, ఆర్టిఫిషియల్ లింబ్స్, వీల్ చైర్స్ బ్యాటరీ సైకిల్స్ ఈ పరికరాల పంపిణీకి ప్రతిపాదన సిద్ధం చేసి దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దివ్యాంగుల వైకల్యాల పరికరాలను శిబిరాలు జిల్లాలో రేపు రామాయణపేటలో ఎల్లుండి నర్సాపూర్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు మానసిక లోపం కలిగిన దివ్యాంగులను గుర్తించి దానికి అనుగుణంగా చికిత్స అందిస్తామన్నారు అవసరమైన దివ్యాంగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ డాక్టర్ను ఏర్పాటు చేసుకొని ఫిజియోథెరపీ నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు గతంలో దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేయడంతో పాటు, వారి ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నిటికీ విశేష స్పందనతో ముందుకు పోతూ దానికి అనుగుణంగానే ఈరోజు దివ్యాంగుల కొరకు ఉచిత బ్యాటరీ ట్రైసైకిల్ ఎంపిక మరియు కృత్రిమ అవయవాల కొలతల శిబిరము ఏర్పాటు చేసినట్లు చెప్పారు ఈ శిబిరంలో 110దరఖాస్తులు సమర్పించారన్నారు. దివ్యాంగులు సమాజంలో ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, అన్ని రంగాల్లో నిష్ణాతులుగా రాణించాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల పరికరాల కృత్రిమ అవయవాల కొలతల శిబిరాలను ఉపయోగించుకుని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డీ డబ్ల్యూ హైమావతి,డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, ఆర్టిఫిషియల్ లింబ్ మన్ ఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఆలింకో) స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రసన్నకుమార్, రాజబాబు, సురేంద్ర , గుండె సంబంధిత వైద్యులు డాక్టర్ సురేందర్,ఇతర ప్రభుత్వ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిటి రోడ్ల మరమ్మత్తులు

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: సిద్దిపేట నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో పలు బిటి రోడ్ల మరమ్మత్తులకు రూ.5 కోట్ల 13లక్షల నిధులు మంజూరు అయినట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు ఇటీవల పలు రోడ్లు పాడయ్ పోయి ప్రజల ప్రయాణానికి ఇబ్బందిగా మారిందన్నారు.. నియోజకవర్గం లోని నారాయణ చిన్న కోడూరు మండలం లోని చిన్న కోడూరు చౌడారం వెళ్లే రహదారి లో చిన్న కోడూరు పి డబ్బ్యు డి నుండి చౌడారం వరకు ముడున్నర కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తు కు రూ.1కోటి 58లక్షలు, నారాయణ రావు పెట మండలం లోని కోదండ రావు పల్లి గ్రామం నుండి లక్ష్మి దేవి పల్లి ఎస్సి కాలనీ వరకు కిలోమీటరన్నర రోడ్డు మరమ్మత్తుకు రూ.66.30లక్షలు, నంగునూర్ మండలం లోని అక్కెన పల్లి నుండి కరీంనగర్ జిల్లా బర్డర్ వరకు కిలోమీటరన్నార రోడ్డు మరమత్తుకు రూ.59 లక్షలు, సిద్దిపేట అర్బన్ మండలం లోని బూరుగుపల్లి వడ్డెర కాలనీ నుండి ఎన్సాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని తిప్పర వేణి కాలనీ వరకు కిలోమీటరన్నరకు రూ.66.74 లక్షలు, సిద్దిపేట రూరల్ మండలం లోని రఘూవా పూర్ నుండి హాసన్ మీరా పూర్ వరకు దాదాపు 4 కిలోమీటర్లు రూ.1 కోటి 63 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు.. వెంటనే పనులు ప్రారంభించాలని సంబందిత అధికారులను హరీష్ రావు ఆదేశించారు.



విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే గన్నవరం (విజయవాడ), విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, రాజమండ్రిలో ఎయిర్‌పోర్ట్‌లు ఉన్నాయి. వీటి ద్వారా విమానాల రాకపోకలు సాగుతున్నాయి. అయితే.. ఎయిర్ కనెక్టివిటీని మరింత పెంచాలని కూటమి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగానే మరో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించాలని భావిస్తోంది.సీఆర్డీఏ పరిధిలో 3,000 నుంచి 5,000 ఎకరాల విస్తీర్ణంలో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ అధికారులు ఎయిర్ ఇండియాతో సహా అనేక కంపెనీల ప్రతినిధులతో దావోస్‌లో సమావేశమయ్యారు. విమానాశ్రయ నిర్మాణం ప్రణాళికలపై చర్చించారు. దీంతో కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మాణం అంశం తెరపైకి వచ్చింది.ఈ కొత్త విమానాశ్రయాన్ని అమరావతికి అతి సమీపంలో నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో గన్నవరం విమానాశ్రయం ఉంది. ఇది విజయవాడ నుంచి 21.3 కిలోమీటర్ల దూరంలో ఉంది. విశాఖపట్నం వెళ్లే జాతీయ రహదారి పక్కనే ఎయిర్‌పోర్ట్ ఉంది. అయితే.. ఈ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటోంది. ఇక్కడికి చేరుకోవడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో.. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా కొత్త ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది.కొత్త విమానాశ్రయాన్ని అమరావతికి సమీపంలో ప్లాన్ చేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం అమరావతిలో మళ్లీ పనులు జరుగుతున్నాయి. ఇక్కడ భూములు సరిపడా అందుబాటులో ఉన్నాయి. ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తే.. వివిధ కంపెనీలు తమ కార్యాలయాలను అమరావతిలో ఏర్పాటు చేస్తారని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు భూముల ధరలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందిఅమరావతి ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తే.. ఇక్కడ ఎలాంటి రద్దీ ఉండదు కాబట్టి వేగంగా పనులు జరిగే అవకాశం ఉంది. పక్కా ప్రణాళికతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మాణం చేపట్టవచ్చు. అలాగే రాజధానిలో విమానాశ్రయం ఉంటుంది. అమరావతికి వచ్చేవారు నేరుగా చేరుకోవచ్చు. అమరావతి అభివృద్ధి కూడా వేగంగా జరిగే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

భారీ స్టేడియం: తెలుగు రాష్ట్రాల్లో క్రికెట్ అభిమానులకు ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం.. మంచి కిక్ ఇస్తోంది. సకల వసతులతో, అన్ని హంగులతో తీర్చిదిద్దాలని భావిస్తున్న రాజధాని అమరావతిలో దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ? ఏసీఏ అధ్యక్షు?, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రకటించారు. ఇప్పటికే.. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపిన ఆయన.. కూటమి ప్రభుత్వం అధికారం ముగిసి ఎన్నికలకు వెళ్లే లోపుగానే జాతీయ స్థాయిలో అతిపెద్ద క్రికెట్ స్టేడియం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇప్పుడు ఈ వార్త తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని యువతకు ఆనందాన్ని కలిగిస్తోందిఏపీ రాజధాని అమరావతిని అంచనాలకు మించి రూపొందించాలని, అక్కడ అభివృద్ధి పనుల్ని పరుగులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తే.. విశాఖలోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియానికి దీటుగా తీర్చిదిద్దుతామని అంటున్నారు.దేశంలో ఇప్పటి వరకూ అతి పెద్ద క్రికెట్ స్టేడియం గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఉంది. దీని సిట్టింగ్ సామర్థ్యం 1.10 లక్షలు. కాగా.. ఈ స్టేడియం కంటే పెద్దగా, సిట్టింగ్ సామర్థ్యం 1.25 లక్షలతో అమరావతిలోని స్టేడియాన్ని తీర్చిదిద్దాలన ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవలే స్టేడియాన్ని పరిశీలించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్).. స్టేడియంలో ప్రస్తుతానికి చేపట్టాల్సిన మౌలిక వసతుల కల్పనకు ఏసీఏ నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐ నుంచి సైతం ఆర్థిక సాయం కోరతామని తెలిపిన? ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ బోర్డు.. స్థానికంగా బోర్డు నుంచి కొంత మేర సమీకరిస్తామని తెలిపింది.అన్ని రకాల హంగులతో అమరావతిని నిర్మించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. క్రీడలకు సైతం మంచి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అమరావతిలో వేగం పుంజుకున్న పనులు.. కూటమి నేతల హయాంలోనే ఓ రూపుదిద్దుకుంటాయని ప్రకటించారు. అమరావతిలో 2029 జాతీయ క్రీడలు నిర్వహించడానికి బిడ్ వేయనున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి విశేష చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ఎంపీ కేశినేని.. క్రికెట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా మూడు అకాడమీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల క్రికెట్ అభిమానులకు అందుబాటులో ఉండేలా.. ఉత్తరాంధ్ర, విజయవాడ, రాయలసీలో ఈ అకాడమీలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అవసరమైతే.. వీటిన నిర్వహణకు మిథాలీ రాజ్, రాబిన్ సింగ్ వంటి ప్రముఖుల్ని తీసుకు వస్తామని తెలిపారు.వారి ఆధ్వర్యంలో క్రికెట్ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.



న్యూఢిల్లీ : భారత్‌లో వారానికి 70 పని గంటలపై ఒక పక్క విస్తృతంగా చర్చ జరుగుతున్న వేళ బ్రిటన్‌లో దాదాపు 200 కంపెనీలు వారానికి 4 పని దినాల విధానాన్ని అమలు చేసేందుకు సంసిద్ధమవుతున్నాయి. వారానికి ఇక 4 రోజులే పని అనే కొత్త విధానాన్ని అమలులోకి తీసుకువచ్చేందుకు 5,000 మందికిపైగా ఉద్యోగులున్న సుమారు 200 కంపెనీలు ఒక ఒప్పందంపై సంతకం చేసినట్టు గార్డియన్ పత్రిక వెల్లడించింది. ది 4 డే వీక్ ఫౌండేషన్ చేపట్టిన ప్రచారానికి మార్కెటింగ్, టెక్నాలజీ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలతో సహా వివిధ రంగాలకు చెందిన అనేక కంపెనీలు మద్దతు తెలిపాయి. వారంలో నాలుగు రోజుల పని విధానాన్ని అమలు చేస్తే ఉత్పాదకత మెరుగుపడుతుందని ఫౌండేషన్ తెలిపింది.

## నేడు మాంసం దుకాణాలు బంద్.. ఎందుకంటే..?

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, జనవరి29,: భారత జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి నేపథ్యంలో రేపు(జనవరి 30) హైదరాబాద్ నగరంలో మాంసం దుకాణాలను మూసివేయాలని జీహెచ్ఎంసీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మేక, గొర్రెల మండిలు, దుకాణాలు మూసివేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ కమిషనర్ హెచ్చరించారు. పోలీసులు కూడా నిఘా ఉంచాలన్నారు. మాంసం దుకాణాలు తెరిచిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# సచివాలయాలలో మార్పులు

కాకినాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయల వర్గీకరణ, ఉద్యోగుల విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. జనాభా ప్రాతిపదికన వర్గీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ఉత్తర్వులు విడుదల చేశారు. గ్రామ, వార్డు సచివాలయాను వర్గీకరిస్తూ జీవో నెంబర్ 1న విడుదల చేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదంతోనే ఈ ఉత్తర్వులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు మొత్తం 15,004గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.ఒక్కో గ్రామ సచివాలయానికి 11 మంది, ఒక్కో వార్డు సచివాలయానికి 10 మంది ఉద్యోగులను నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో మొత్తం 1,30,694 మంది ఉద్యోగులు ఉన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను వర్గీకరించాలని నిర్ణయించారు. అందులో భాగంగానే ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది."గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను 1. మల్టీపర్పస్ ఫంక్షనరీస్, 2. టెక్నికల్ ఫంక్షనరీస్, 3. యాస్పిరేషనల్ సెక్రటరీలుగా వర్గీకరించింది. సచివాలయాలను మూడు రకాలుగా వర్గీకరించింది.ఏ) 2,500 వరకు జనాభా ఉన్న సచివాలయాలను “ం” కేటగిరీబీ) 2,501 నుండి 3,500 వరకు జనాభాఉన్న సచివాలయాలను “ః” కేటగిరీసీ) 3,500 కంటే ఎక్కువ జనాభా ఉన్న సచివాలయాలను ‘‘అ’’ కేటగిరీ(ఏ) 2,500 కంటే తక్కువజనాభాఉన్న గ్రామ,వార్డు సచివాలయాలలో కనీసం 6 మంది ఉద్యోగులు ఉంటారు.బీ) 2,501 నుండి 3,500 కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలలో 7 మంది ఉద్యోగులు ఉంటారు.సీ) 3,501 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలలో 8 మంది ఉద్యోగులు బాధ్యతలు నిర్వర్తిస్తారు..డీ) సెక్రటేరియట్లలో జనాభా, ఆర్థిక కార్యకలాపాలు, పనిభారం ఆధారంగా ఉద్యోగుల సంఖ్య పెరగవచ్చు.ఆస్పిరేషనల్ ఫంక్షనరీలు పాలనలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), ఏఐ, డ్రోన్లు, ఇతర డీప్–టెక్నాలజీల వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావాలి. సచివాలయాల్లో నియమించిన ఉద్యోగుల్లో ఐఓటీ, ఏఐ, ఎంఎల్ వంటి తాజా సాంకేతికతలపై మక్కువ ఉండి సాంకేతిక, సంబంధిత అర్హతలు ఉన్న ఒకరిని ఆస్పిరేషనల్ ఫంక్షనరీగా నియమించాలి.. ఉద్యోగుల వర్గీకరణ తరువాత, మిగిలిన ఉద్యోగులను ఇతర డిపార్ట్‌మెంట్‌లకు బదిలీ చేస్తారు.పంచాయతీ కార్యదర్శి గ్రామ సచివాలయానికి, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శి వార్డు సచివాలయానికి అధిపతిగా నియమితులవుతారు.మూడంచెల గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేస్తారు. జిల్లా స్థాయిలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయ కార్యాలయం, మండలం, మున్సిపాలటీ స్థాయిలో ఎంపీడీవో/ మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలు, గ్రామ/వార్డు స్థాయిలో సచివాలయాలు ఉంటాయి.సచివాలయాలు నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ అక్షరాస్యత, ఏఐ, ఎంఎస్ఎంఈలకు సౌకర్యాలు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఉపాధి కల్పన మొదలైన వాటితో సచివాలయాలు నాలెడ్జ్ సొసైటీ క్రియేట్ చేయడానికి కేంద్రంగా పనిచేస్తాయి..స్వర్ణ ఆంధ్ర విజన్ ఏ 2047 సాధించడానికి, గ్రామ, వార్డు స్థాయిలో రియల్ టైమ్ గవర్నెన్స్ సమర్థవంతంగా అమలు చేయడానికి గ్రామ, వార్డు సచివాలయాలను, ఉద్యోగులను వర్గీకరించినట్లు" ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వుల్లో తెలిపింది.

## నాగసాధువులు ఎక్కడ నుంచి వస్తారు...

# ఎక్కడికి వెళతారు



లక్నో, జనవరి 29,: యాగ్‌రాజ్‌లో నిర్వహించే మహా కుంభమేళా ఫిబ్రవరి చివరి వరకు కొనసాగుతుంది. మహా కుంభమేళా 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు నిర్వహించబడుతుంది. ఈ సమయంలో వివిధ ముఖ్యమైన స్నాన తేదీలకు ప్రత్యేక మతపరమైన ప్రాముఖ్యత ఉంటుంది. ఈ తేదీలలో భక్తులు ఆచరించే స్నానాన్ని అమృత స్నాన్ అంటారు. కానీ మహా కుంభ మేళాలో ఉన్న వేలాది మంది నాగ సాధువులు కుంభమేళా తర్వాత ఎక్కడికి వెళతారు అని ఎప్పుడైనా ఆలోచించారా?..మహా కుంభమేళాలో ప్రతిరోజూ దాదాపు 50 లక్షల మంది భక్తులు స్నానాలు ఆచరిస్తున్నారు. ఇప్పటివరకు 11 కోట్లకు పైగా ప్రజలు సంగంలో స్నానం చేశారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. నివేదికల ప్రకారం, స్నానం చేసే వారి సంఖ్య ప్రతిరోజూ పెరుగుతోంది. పౌష పూర్ణిమ నాడు మొదటి స్నానం నాడు 1 కోటి 75 లక్షలకు పైగా ప్రజలు స్నానం చేశారు. మరోవైపు, మకర సంక్రాంతి నాడు 3 కోట్ల 50 లక్షలకు పైగా ప్రజలు అమృత స్నానం ఆచరించారు.నాగ సాధువులు సనాతన ధర్మాన్ని పాటించేవారు. వీరిని అఖారా అని పిలుస్తారు. ఈ సాధువులు నగ్నంగా ఉన్నారు. వారు బట్టలు లేకుండా జీవించడం తను ప్రాపంచిక కోరికలను త్యజించాడనడానికి ప్రతీక. నాగ సాధువులు గంగా, యమునా, సరస్వతి సంగమంలో స్నానం చేయడం ద్వారా తమ ధ్యానాన్ని మరింత శక్తివంతం చేసుకుంటారు. వారి జీవితం తపస్సు, ధ్యానం, మోక్ష సాధనకు అంకితం చేయబడింది. నాగ సాధువులు రోజంతా ధ్యానం , సాధనలో గడుపుతారు. ముఖ్యంగా స్నానం , పద్మాసనాలతోనే సమయం గడిచిపోతుందిఇప్పుడు ప్రశ్న ఏమిటంటే కుంభమేళా తర్వాత నాగ సాధువులు ఎక్కడికి వెళతారు. కుంభమేళా తర్వాత, నాగ సాధువులు తపస్సు కోసం తిరిగి వస్తారు. వారు దేశంలోని కొన్ని రాష్ట్రాలను ఎక్కువగా ఇష్టపడతారు. సాధారణంగా కుంభమేళా తర్వాత, నాగ సాధువులు ప్రయాగ్‌రాజ్, నాసిక్, హరిద్వార్, ఉజ్జయిని వంటి ప్రధాన పుణ్యక్షేత్రాలలో నివసిస్తారు. ఇవి ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, హిమాచల్, ఉత్తరాఖండ్ , మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఎక్కువగా కనిపిస్తాయి. నాగ సాధువులను వీధుల్లో చాలా అరుదుగా చూస్తారు, కారణం వారు ఏకాంతంగా జీవించడానికి , తపస్సు చేయడానికి ఇష్టపడతారు. నాగ సాధువులు శివుని గురించి తపస్సు చేస్తారు.. వారు ఆయన భక్తులు. దేశంలో ఒకే ఒక్క కుంభమేళాలో మాత్రమే ఇంత పెద్ద సంఖ్యలో నాగ సాధువులు ఒకచోట చేరుతారు. ఇక్కడ దీక్ష తీసుకున్న తర్వాత వారు తిరిగి వెళ్లిపోతారు.

## 75 కోట్ల పైలట్ ప్రాజెక్టును నిలుపుకోలేని అసమర్థులు మీరు



నర్సంపేట యదార్థవాది ప్రతినిధి, జనవరి29: నియోజకవర్గం రైతుల కోసం 75 కోట్లతో వ్యవసాయ యాంత్రీకరణ పైలెట్ ప్రాజెక్టును తీసుకువస్తే గెలిచిన ప్రజా ప్రతినిధులు నిలుపు కోలేదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించాడు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ,75 కోట్ల రూపాయల నుండి 15 కోట్ల రూపాయలను వ్యవసాయ పరికరాల కోసం రైతులు ఉపయోగించుకున్నారన్నారు.మిగిలిన 60 కోట్ల రూపాయలను ప్రభుత్వం మారిన తర్వాత రైతులకు వ్యవసాయ పరికరాల కోసం ఖర్చు చేయాలని,ఇప్పుడున్న కాంగ్రెస్ వ్యవసాయ శాఖ మంత్రిని, స్థానిక ఎమ్మెల్యేను కోరడం జరిగిందన్నారు.మంత్రి నుండి ఎలాంటి స్పందన రాక ఆ నిధులు ల్యాప్స్ కావడం జరిగిందన్నారు.తెలంగాణలో ఎక్కడా లేని విధంగా పైలెట్ ప్రాజెక్టు నర్సంపేట నియోజకవర్గంలో 51 వేల మంది రైతాంగానికి 75 కోట్ల అందించే 161 రకాల ఎం. ఎస్ సి కంపెనీల గుర్తింపు పొందిన యంత్రాలను రైతులు కోల్పోవడం దురదృష్ట కరమన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కోసం నర్సంపేట నియోజకవర్గనికి మంజూరైన 60 కోట్ల రూపాయలను ఉపయోగించడం కొరకు టెండర్లను పిలవడం జరిగిందని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గనికి రావాల్సిన 60 కోట్ల నిధులను ఖర్చు చేసుకోలేని అసమర్థుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఖర్చు చేయడం జరుగుతుందని విమర్శించాడు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం తీసుకురావడం హర్షనీయమే,నర్సంపేట నియోజకవర్గానికి రావలసిన 60 కోట్ల రూపాయలను రాష్ట్రానికి వాడుకోవడం చాలా బాధాకరమన్నారు.నాడు జిల్లా కలెక్టర్ నోడల్ అధికారిగా ఉండి డీలర్లతోనే కాకుండా డైరెక్ట్ తయారీ కంపెనీలు పాల్గొనే విధంగా స్కీమును తీసుకురావడం జరిగిందన్నారు. ట్రాన్సురెంట్ గా ఆన్లైన్ టెండర్స్ ద్వారా 50 శాతం సబ్సిడీతో రైతులకు వ్యవసాయానికి అవసరమైన పనిముట్ల కొనుగోలు కోసం ఈ స్కీమును తీసుకురావడం జరిగిందన్నారు.ఆనాడు ఈ స్కీము విధివిధానాలను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు నేడు అదే విధానాన్ని అవలంబించడాన్ని కాంగ్రెస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.60 కోట్లతో కాకుండా రాష్ట్రమంతా ఇంకా అధిక నిధులతో ఈ స్కీము తీసుకురావాలని బి ఆర్ ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## ఆర్.జి-3 ఏరియా లో పర్యటించిన పర్యావరణ జి.యం



కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:సింగరేణి సంస్థ కార్పొరేట్ పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్ బానోత్ సైదులు బుధవారం రామగుండం–3 ఏరియాలో పర్యటించారు. పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా రామగుండం–3 ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.యం. కార్యాలయంనందు రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు రామగుండం–1,2,3 మరియు భూపాలపల్లి ఏరియాల పర్యావరణ విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కేంద్ర పర్యావరణ విభాగం వారి నిబంధనలు, విధి విధానాలు, సూచనలకు అనుగుణంగా ఏరియాలలో తీసుకుంటున్న చర్యల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, రామగుండం–1,2,3, భూపాలపల్లి ఏరియాల పర్యావరణ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో కానిస్టేబుల్ మృతి

బేగంపేట్ యదార్థవాది ప్రతినిధి, జనవరి29,: గుండెపోటుతో ఓ కానిస్టేబుల్ హఠాన్మరణం చెందాడు. మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని గుంటూరు జిల్లా బాపట్ల మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన కార్తీక్ (25) కార్తీక్ 2020 బ్యాచ్‌కు చెందిన వ్యక్తి. ప్రస్తుతం కార్తీక్ మార్కెట్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవలే వివాహం కూడా చేసుకున్నాడు. ఈ నెల 18 పోలీస్‌స్టేషన్‌లో లీవ్ తీసుకోని స్వగ్రామానికి వెళ్లాడు. బుధవారం ఉదయం ఇంట్లో సాధారణంగా తిరుగుతూ ఒక్కసారిగా గుండె పోటు రావడంతో కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు అతన్ని హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారని పోలీసులు తెలిపారు. కార్తీక్ మృతితో మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో విశాద ఛాయలు అలుముకున్నాయి.



పాలలో మన శరీరానికి ఉపయోగపడే దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. ఒక్క విటమిన్ సి తప్ప పాలలో అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. ఈ క్రమంలోనే రోజూ ఒక గ్లాస్ పాలను తాగితే శరీరానికి కావల్సిన పోషకాలు అన్నింటినీ పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పాలను తాగితే అందులో ఉండ క్యాల్షియం మన ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. పాల ద్వారా మనకు సహజసిద్ధంగా క్యాల్షియం లభిస్తుంది. ఇక ప్రస్తుతం చాలా మంది విటమిన్ డి లోపం బారిన పడుతున్నారు. అలాంటి వారు రోజూ పాలను తాగితే ఈ విటమిన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా ఉండడమే కాదు, శరీర రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

ఎముకల దృఢత్వానికి..: పాలలో ఉండే ఫాస్ఫరస్ ఎముకలు బలంగా మారేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. కొవ్వు తీసిన పాలను సేవించడం వల్ల గుండె పోటు, టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. అలాగే పాలను తాగితే హైబీపీ కంట్రోల్ అవుతుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. కండరాల పెరుగుదలకు అవసరం అయ్యే అనేక పోషకాలు పాలలో ఉంటాయి. పాలలో ఉండే ప్రోటీన్లు కండరాలను నిర్మించేందుకు, కండరాల మరమ్మత్తులకు సహాయన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కండరాలను నిర్మాణం చేయడంతోపాటు కండరాల దృఢత్వానికి పనిచేస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. పాలలో ఉండే రైబోఫ్లేవిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పగలకుండా చూస్తుంది. ఇలా పాలను తాగడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. అయితే పాలను ఏ సమయంలో తాగాలి అని చాలా మంది సందేహిస్తుంటారు. అందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

ఏ సమయంలో తాగాలి..: పాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం తాగవచ్చు. లేదా రాత్రి నిద్రకు ముందు తాగవచ్చు. నిద్రలేమి సమస్య ఉన్నవారు రాత్రి నిద్రకు ముందు పాలను తాగాలి. ఇక మిగిలిన ఎవరైనా సరే ఉదయం తాగితే మంచిది. దీంతో శరీరానికి కావల్సిన పోషకాలు ఉదయమే లభిస్తాయి. ఉదయం వ్యాయామం చేసిన అనంతరం పాలను తాగవచ్చు. లేదా బ్రేక్‌ఫాస్ట్ చేసిన అనంతరం పాలను తాగవచ్చు. ఇలా పాలను తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ముఖ్యంగా పాలలో ఉండే పోషకాలన్నింటినీ పొందవచ్చు. దీంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇమ్యూనిటీ పెరిగి అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి రోజూ పాలను తాగితే ఆరోగ్యంగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

[illegible] ఉపయోగపడుతుందని ప్రచారం చేస్తున్నది. దీనిపై వైద్యులు, నెటిజన్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చైనా మీడియా కథనం ప్రకారం సిచ్యూన్ ప్రావిన్స్‌లోని ది యాన్ బైఫెంగ్సియా వన్యప్రాణి జంతు ప్రదర్శన శాల సైబీరియన్ పులుల మూత్రం సేకరించి పావు లీటర్ సీసాను రూ. 600కు అమ్ముతున్నది. కీళ్లవాతం, బెణుకులు, కండరాల నొప్పులకు ఈ పులుల మూత్రం ఔషధంగా పని చేస్తుందని ప్రచారం చేస్తున్నది. అయితే పులి మూత్రం పనితీరుని నిర్ధారించుకోకుండా ఇలా ఔషధం పేరుతో అమ్మడంపై చైనా సంప్రదాయ వైద్యుడొకరు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏ పాలు మంచివి?



పాలు.. అద్భుతమైన పౌష్టికాహారం. చిన్నప్పటి నుంచీ తాగుతూనే ఉంటాం. ఎక్కువగా ఆవు, గేదె, మేక పాలను తీసుకుంటాం. అయితే, వీటిలో ఏ పాలు మంచివి? అనేవిషయంలో ఇప్పటికీ అయోమయమే! ఈ విషయంపై ఆయుర్వేద నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. ఏ పాలలో ఎలాంటి పోషకాలు ఉంటాయో.. ఆరోగ్యానికి ఎలాంటి మేలు చేస్తాయో వివరిస్తున్నారు. శిశువుకు తల్లి పాలే ఉత్తమం. ఆ తర్వాతి స్థానం ఆవు పాలదేనని చెబుతున్నారు ఆయుర్వేద వైద్యులు. కొవ్వు తక్కువగా ఉండే ఆవుపాలు.. జీర్ణక్రియకు మంచివి. నవజాత శిశువులకూ ఇట్టే జీర్ణమవుతాయి. గేదె పాలలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. దాంతో అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందుకే, చిన్నారులకు ఆవుపాలు తాగించడమే మంచిది. ఆవు పాల తర్వాత ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు అందించేవి.. మేక పాలు. ఇందులో యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. శరీరంలోని వాపును తగ్గించడంలో సహాయ పడుతాయి. మేక పాలు తాగడం వల్ల టీబీ, డెంగ్యూ, కొన్నిరకాల పేగు వ్యాధుల నుంచీ ఉపశమనం లభిస్తుంది. మేక పాలు శరీరంలో సంతోషకరమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. కీళ్లనొప్పులతోపాటు ఆర్థరైటిస్ నొప్పుల నుంచీ బయటపడేస్తాయి. ఇక కొవ్వు అధికంగా ఉండే గేదె పాలు.. శరీర ఎదుగుదలకు, శరీరంలో మాంసం, కొవ్వు అభివృద్ధికి మేలు చేస్తాయి. శరీర బలాన్ని పెంచుతాయి.

# చదువు కోసం..



చదువు చాలామంది పిల్లలకు చాలా దగ్గరగా ఉంటుంది. కొంతమంది పిల్లలకు మాత్రం అందనంత దూరంలో ఉంటుంది. అయినా దూరాన్ని లెక్కచేయకుండా చదువుకునేందుకు వాళ్లు చేసే ప్రయాణం, చదువుకోవాలనుకునే కోరిక కంటే చాలా ఎక్కువ. ఇటీవల సోషల్ మీడియాలో ఉత్తరాఖండ్‌లో ఓ మారుమూల పల్లె నుండి స్కూలుకు వెళ్లేందుకు ఇద్దరు ఆడపిల్లలు పడుతున్న అవస్థను ఓ వ్యక్తి వీడియో తీసి వైరల్ చేశాడు. ఆ దృశ్యం, ఒకపక్క ఆ పిల్లల చదువు కోరికను బలంగా చూపిస్తుంటే, మరోపక్క సాంకేతికత అందిపుచ్చుకున్న 2025వ సంవత్సరంలో కూడా కనీస మౌలిక వసతులు లేని గ్రామాల దుర్భర పరిస్థితులను కళ్లముందుంచుతోంది. తొమ్మిదో తరగతి, ఐదో తరగతి చదువుతున్న ఇద్దరు ఆడపిల్లలు, కొండపై నిర్మించిన తాళ్లతో నడిచే ఓ ట్రాలీ గొలుసులను ఎవరి సాయం లేకుండా లాగుతూ కనిపిస్తున్నారు. చాలా బలంగా లాగితేగాని అవి రావడం లేదు. చేతులు ఒరుసుకు పోతున్నాయి. అయినా ఒకరి తరువాత ఒకరు, ఒకరి సాయంగా మరొకరు ఓ పది ఇనుప లింకులను లాగారు. దగ్గరకు వచ్చిన ట్రాలీ ఎక్కి అవతలి వైపుకు వెళ్లారు. అటువైపు ఉన్న ఓ వ్యక్తి పిల్లలెక్కిన ట్రాలీని లాగడం వీడియోలో కనిపిస్తోంది.

ఇండియన్ ఆర్మీలో చేరాలని ఓ బాలిక ఆశ పడుతుంటే, టీచర్‌గా చేస్తానని మరో బాలిక ఉబలాటపడుతోంది. చదువు వాళ్ల కోరికలను నెరవేస్తుంది అని ఆ చిన్నారులు బలంగా నమ్ము తున్నారు. అందుకే ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణిస్తున్నారు.

ఉత్తరాఖండ్ మున్సియారీ గ్రామం కొండిపాంతం. ఆ కొండపై సుమారు 70 గ్రామాలు ఉన్నాయి. ఆ ప్రజలంతా ప్రపంచాన్ని చూడాలంటే ఓ నదిని దాటాలి. 2013 వరకు అక్కడో వంతెన ఉంది. ఆ తరువాత అది కూలి పోయింది. దశాబ్దం గడుస్తున్నా అక్కడ బ్రిడ్జి వేయలేదు. ఈ పరిస్థితుల్లో తాత్కాలిక ప్రయాణమార్గంగా ఓ తాడుకు ట్రాలీని ఏర్పాటుచేశారు. బలమైన ఇనుపగొలుసులతో నిర్మించిన ఆ తాడుపై గాలికి ఊగుతూ, తూలుతూ, కొండకు సమాన ఎత్తులో అది వెళుతుంది.

దేశంలో ఎన్నో గ్రామాల్లో ఇప్పటికీ స్కూలుకు వెళ్లే పిల్లలు నానావస్థలు పడుతున్నారు. వాగులు, వంకలు దాటుతూ, ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణిస్తున్నారు. మౌలిక వసతులు లేక, ఎప్పుడో తాతలు, తండ్రుల కాలంలో ఉన్న ఈ పరిస్థితులు సాంకేతికత అందిపుచ్చుకున్న ఈకాలంలో కూడా కొనసాగడం సిగ్గుచేటు. 'ఇదీ మన వ్యవస్థ.. 2025 భేటీ బచావో.. భేటీ పడావో ఇదే..' అంటూ ఉత్తరాఖండ్ చిన్నారుల వీడియో తీస్తున్న వ్యక్తి చేసిన వ్యాఖ్యలు వాస్తవాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

## నరసరావుపేటలో చిన్నపిల్లలను కిడ్నాప్ చేసే ముఠా అరెస్ట్

పల్నాడు: నరసరావుపేటలో చిన్నపిల్లలను కిడ్నాప్ చేసే ముఠా ను పోలీసులు అరెస్ట్ చేసారు. చెన్నైలో యాచక వృత్తి ముసుగులో చిన్నారులను కిడ్నాప్ చేస్తున్నట్లు గుర్తించారు. చెన్నై పోలీసులు...నరసరావుపేట ముఠాని అదుపులోకి తీసుకున్నారు. అంజమ్మ,వీరమ్మ, ఉమా,సరస్వతిలు అరెస్ట్ అయ్యారు. ఈనెల 12న సెంట్రల్ రైల్వే స్టేషన్ లో అసోంకు చెందిన సఖిబుద్దిన్ ను ఈ మహిళలు కిడ్నాప్ చేసారు. సీసీ కెమెరాలలో మహిళ కిడ్నాపర్ లను గుర్తించి అరెస్టు చేసారు. కిడ్నాపర్లది నరసరావుపేట,కొండకావూరు, ఎక్కలవారిపాలెం, యల్లమంద గా గుర్తించారు. నరసరావుపేట లో మహిళ కిడ్నాపర్ల అరెస్ట్ తో ఒక్కసారిగా స్థానికులు, పోలీసులు ఉలిక్కిపడ్డారు.

# బిజెపినే అత్యంత ధనిక పార్టీ

**రూ.7113 కోట్ల నిధులు**

**రూ.857 కోట్లతో కాంగ్రెస్‌కు రెండోస్థానం**

**ఎన్నికల బాండ్లతో అత్యధిక ఆదాయం కమలం పార్టీకే**





న్యూఢిల్లీ : భారత దేశంలో అత్యంత ధనిక పార్టీగా బిజెపి మరోసారి అవతరించింది. కేంద్రంలోని అధికార కమలం పార్టీ వార్షిక ఆదాయం రోజురోజుకూ పెరిగిపోతోంది. 2024 మార్చి 31 నాటికి బిజెపి వద్ద రూ.7,113.80 కోట్ల నిధులున్నట్లు భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) తాజాగా విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రెండో స్థానంలో కాంగ్రెస్ వద్ద రూ.857 కోట్లు ఉన్నట్లు ఇసిఐ పేర్కొంది. 2023-24లో లోక్‌సభ ఎన్నికలు ప్రకటించిన సమయంలో బిజెపి రూ.1754 కోట్లు ఖర్చు చేసింది. ఈ మొత్తం 2022-23లో ఖరు చేసిన రూ.1092 కంటే 60 శాతం అధికం. కాంగ్రెస్ పార్టీ 2023- 24లో రూ.619.67 కోట్లు, 2022-23లో రూ.192.56 కోట్లు ఖర్చు చేసింది.

ఎన్నికల బాండ్ల ద్వారా బిజెపి అత్యధిక ఆదాయం: ఎన్నికల బాండ్ల ద్వారానూ బిజెపికే అత్యధిక ఆదాయం లభించింది. 2022-23లో రూ.2,360.8 కోట్లుగా ఉన్న ఆ పార్టీ ఆదాయం మరుసటి సంవత్సరానికి ఏకంగా 83 శాతం పెరిగి రూ.4,340.5 కోట్లకు చేరింది. ఇందులో రూ.1,685.6 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో వచ్చినవేనని ఎన్నికల కమిషన్‌కు బిజెపి సమర్పించిన తాజా వార్షిక ఆడిట్ నివేదిక చెబుతోంది. ఏ ఇతర పార్టీ కూడా బాండ్ల రూపంలో ఇంత భారీగా వార్షిక ఆదాయం పొందలేదు. ఇదే కాలంలో కాంగ్రెస్ ఆదాయం కూడా రూ.452.4 కోట్ల నుండి రూ.1,225 కోట్లకు%%. అంటే 170 శాతం పెరిగింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ఎన్నికల బాండ్ల రూపంలో తన ఆదాయాన్ని 384 శాతం మేర పెంచుకుంది. 2022-23లో కాంగ్రెస్‌కు ఎన్నికల బాండ్ల ద్వారా రూ.171 కోట్ల ఆదాయం లభిస్తే, 2023-24లో రూ.828.4 కోట్లు వచ్చింది. బాండ్లకు సంబంధించినంత వరకూ బిజెపి తర్వాత కాంగ్రెస్‌కే ఎక్కువ ఆదాయం లభించింది. 2023-24లో బాండ్ల రూపంలో బిఆర్ఎస్‌కు రూ.685.5 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్‌కు రూ.612.4 కోట్ల ఆదాయం సమకూరింది. ఇక ఖర్చుల విషయానికి వస్తే గత ఆర్థిక సంవత్సరంలో బిజెపి 2,211.7 కోట్లు ఖర్చు చేసింది. 2022-23లో పెట్టిన ఖర్చుతో పోలిస్తే ఇది 62 శాతం అధికం. ఇందులో ఎన్నికలు, సాధారణ ప్రచారంపై ఆ పార్టీ రూ.1,754 కోట్లు ఖర్చు చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో కాంగ్రెస్ వార్షిక వ్యయం రూ.1,025.20 కోట్లు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర కోసం ఆ పార్టీ రూ.49.6 కోట్లు ఖర్చు చేసింది. తొలి విడత భారత్ జోడో యాత్రకు రూ.71.8 కోట్లు ఖర్చయ్యాయి. 2023-24 ఆడిట్ నివేదికలో బిజెపి ప్రకటించిన స్వచ్ఛంద విరాళాలు రూ.3,967 కోట్లు. ఇందులో ఎన్నికల బాండ్ల ద్వారా రూ.1,685.6 కోట్లు, ఆజివాన్ సహయోగ్ నిధి ద్వారా రూ.236.3 కోట్లు, ఇతర విరాళాల ద్వారా రూ.2,042.7 కోట్లు సమకూరాయి. ఆ పార్టీకి వ్యక్తిగత దాతలు రూ.240 కోట్లు, కార్పొరేట్లు రూ.1,890 కోట్లు, సంస్థలు-సంక్షేమ సంఘాలు రూ.101.2 కోట్లు, ఇతరులు రూ.50 కోట్లు అందజేశారు. గత సంవత్సరం మార్చి 31 నాటికి బిజెపి చేతిలో రూ.109.2 కోట్లు, బ్యాంకుల్లో రూ.1,627.2 కోట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో 5,377.3 కోట్లు ఉన్నాయి.

# పీచే కదాని పారేయకండి..



మొక్కజొన్నలో చాలా లాభాలు ఉంటాయని మనకు తెలుసు. అయితే దాని పీచులో కూడా మన ఆరోగ్యానికి మేలు చేసే లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మొక్కజొన్న పీచు ఉడికించి ఆ నీటిని తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మొక్కజొన్న పీచులో పొటాషియం, కాల్షియం, విటమిన్ బి2, సి, కె వంటి పోషకాలు ఉంటాయి. దీన్ని 5000 సంవత్సరాల క్రితం అనేక అనారోగ్యాల చికిత్సల్లో వాడేవారు. మొక్కజొన్న పీచులో ఉండే యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్, మూత్రంలో మంట వంటి సమస్యలను తగ్గిస్తుంది. అలాగే యూరిన్‌లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. మన శరీరంలో ఉన్న అదనపు నీరు, వ్యర్థాలను బయటకు పంపిస్తుంది.

ఈ నీరు తీసుకోవడం వల్ల కిడ్నీలో ఉండే నైట్రేట్లు, టాక్సిన్స్ తొలగిపోతాయి. ఇది కిడ్నీలో రాళ్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎవరికైనా కిడ్నీలో రాళ్లు ఇబ్బంది పెడుతూ ఉంటే, మొక్కజొన్న పీచు మరిగించి నీటిని తీసుకోవడం వల్ల ఆ సమస్యను తగ్గించుకోవచ్చు. రక్తపోటును నియంత్రించడంలో కూడా మొక్కజొన్న పీచు నుండి తయారు చేసిన నీరు ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే మినరల్స్ రక్త ప్రసరణను మెరుగుపరచడంలో బాగా సహాయ పడతాయి. బరువు తగ్గాలనుకునే వారు మొక్కజొన్న పీచు ఉడికించిన నీరు రోజూ తాగితే ఫలితం ఉంటుంది. శరీరంలో ఇన్ఫ్లమేషన్, వాటర్ రిటెన్షన్ సమస్యను నయం చేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్, అదనపు కొవ్వును తగ్గిస్తుంది. ఎలాంటి కొవ్వునైన తగ్గించడానికి బాగా సహాయపడుతుంది. కొంత మందికి ఆహార పదార్థాలు తీసుకున్న తరువాత మంటగా అనిపిస్తుంది. అలాంటి వారు మొక్కజొన్న పీచు నీరు తాగాలి. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శరీర మంటను తగ్గిస్తాయి. చాలా మందికి ఎంత లైట్ ఫుడ్ తీసుకున్నప్పటికి అరుగుదల సరిగా ఉండదు. అలాంటి వారు మొక్కజొన్న పీచు నుంచి తయారు చేసుకున్న నీరు తాగితే ఆ సమస్య తగ్గుతుంది. మధుమేహంతో బాధపడే వారికి కూడా ఈ పీచు నీరు బాగా ఉపయోగపడుతుంది. రక్తంలో చక్కెరను అదుపు చేసే లక్షణాలు ఈ నీళ్లల్లో ఉన్నాయి. అంతేకాక, ఇన్సులిన్ సెన్సిటివిటీ కూడా మెరుగుపరుస్తాయి.

## వేల గొంతులు లక్ష డప్పుకుల సభ విజయవంతం చేయండి



**కొత్తగూడెం, యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:**ఎస్సీ వర్గీకరనే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్ లో నిర్వహిస్తున్నలక్ష డప్పులు-వెయ్యిల గొంతుల సభను విజయవంతం చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్టుల ఫోరం) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు కోరారు.బుధవారం కొత్తగూడెం టౌన్ ట్రాన్సిస్ గెస్ట్ హౌస్ లో కొత్తగూడెం నియోజకవర్గం సాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునందుకుని, గూడేల నుంచి కదిలే ప్రతి ఒక్కరు డప్పు చేతబట్టి కదలాలన్నారు.

మాదిగ జాతి బిడ్డలు వేలాదిగా తరలి వచ్చి లక్ష డప్పులు-వెయ్యిల గొంతుల కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ రూపొందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి గుణ సురేష్, ట్రెజరర్ వాసాల సంపత్, జిల్లా నాయకులు దాట్ల రవీందర్ ,ఇల్లందుల దుర్గయ్య, సాక్షి శేఖర్, ప్రతాప్ ,రాజ్ కుమార్ ,మురళి ,సురేందర్ , కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**కరీంనగర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** బీజేపీ,టిఆర్ఎస్ పార్టీల అవినీతి అక్రమాలు వాళ్ళే స్వయంగా బట్టబయలు చేశారని ఆనాటి వాటాదారులు బండి సంజయ్ కుమార్,మాజీ మేయర్ సునీల్ రావు ఒక్కటై ఒక్క పార్టీ అయ్యారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. పదేళ్లు బిఆరేస్ బిజెపితో అంటగాగి రెండు పార్టీలు కలిసి దోపిడీకి పాల్పడ్డాయని తాము ఆనాడు చేసిన చేసిన ఆందోళనలు,విమర్శలు నేడు వాస్తవాలని వాళ్ళే ఒప్పుకుంటున్నారు నరేందర్ రెడ్డి అన్నారు.స్మార్ట్ సిటీ పనుల్లో భారీ అవినీతి అక్రమాలు జరిగాయని గతంలో సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేకసార్లు కార్యక్రమాలు చేపట్టాం ఇందుకు మీడియానే సాక్ష్యం అని స్మార్ట్ సిటీ పనుల నాణ్యత పై అశాస్త్రీయ పనులపై చేసిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.మాజీ మేయర్ సునీల్ రావుతో కలసి దోపిడీకి పాల్పడ్డ ఆనాటి ఎంపీ,ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నేడు ఒకే పార్టీగా కలవడం ఇది ముందే ఊహించిందే అని ఎప్పటినుండో వల్ల చీకటి ఒప్పందం లో భాగమే ఇది అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఐలాండ్, పార్కుల అభివృద్ధి పనుల్లో భారీ దోపిడి క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా స్మార్ట్ సిటీ అవినీతి అక్రమాలను ఎండగట్టిన సిటీ కాంగ్రెస్ ఎప్పుడో వీరి చీకటి ఒప్పందాలను బయట పెట్టిందని నరేందర్ రెడ్డి అన్నారు డంపింగ్ యార్డ్ కు రూ. 16 కోట్ల కేటాయిం చుతే 16 గంటలు కూడా పని చేయలేదని ఆనాడు వాస్తవాలు మాట్లాడితే, టిఆర్ఎస్ కార్పోరేటర్లు సునీల్ రావుకు మద్దతుగా, తనపై విమర్శలు చేసింది వాస్తవం కాదా ఏది ఏమైనా నేడు స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి అక్రమాలు జరిగినట్లు ఒప్పుకున్న టిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు స్మార్ట్ పనుల అక్రమాలపై ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒప్పుకోవడం చూస్తే అవినీతి అక్రమాల్లో బిజెపి బీఆర్ఎస్ ఒక్కటే అని స్పష్టమౌతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు నీతి నిజాయితీ తో పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని స్పష్టమౌతుందనీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీ తో గెలువబోతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు ఈ సమావేశం గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి, శ్రవణ్ నాయక్, తమ్మడి ఎజ్రా,జీడీ రమేష్,కుర్ర పోచయ్యా,దన్న సింగ్, అస్తపురం రమేష్, మహేష్, మెతుకు కాంతయ్యా, మేరాజ్, షైనషా, భారీ, బషీర్, ఖలీల్, జమీల్,ఆశ్రఫ్, ఇమ్రాన్, షబానా, కవిత, మహాలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 2రాజోలు లో చోరీ

రాజోలు: తాళం వేసి ఉన్న ఇంట్లో భారీ చోరీ జరిగిన సంఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజోలు పట్టణంలోని సత్తిరాజు వారి వీధిలో ఉంటున్న రిటైర్డ్ మాస్టర్ గెల్లి బాపన్న గుప్తా ఈనెల 20న కుటుంబ సభ్యులతో కలిసి ఓం శాంతి దైవ కార్యక్రమంలో పాల్గొనేందుకు అన్నవరం వెళ్లారు. పనిమనిషి పగిలి ఉన్న తాళాన్ని గమనించి స్థానికులకు తెలియజేయడంతో కుటుంబీకులకు సమాచారం అందించారు. బాధితులు ఇంటికి వచ్చి పోలీసులకు తెలియజేసి చూడగా రెండు బెడ్ రూమ్లు తెరచి బీరువాలలో ఉన్న బట్టలు లాగేసి బంగారు, వెండి, విలువైన వస్తువులను దొంగిలించినట్లు గుర్తించారు. బీరువాలో దాచిన సుమారు 40 కాసులు బంగారపు వస్తువులు, ఐదు కేజీల వెండి నగలు చోరీకి గురయ్యాయని గుప్తా కుటుంబ సభ్యులు పోలీసులకు వివరాలు అందించారు. చోరీకి గురైన ఇంటిని రాజోలు సీఐ టీవీ నరేష్ కుమార్, ఎస్సై బి. రాజేష్ కుమార్ పరిశీలించారు. క్లూస్ టీం, జిల్లా క్రైమ్ టీం రంగంలోకి దిగి దొంగతనం జరిగిన తీరును పరిశీలన చేసి వివరాలు సేకరిస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తాళం వేసి ఉన్న ఇళ్ల వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇళ్లకు తాళాలు వేసి ఇతర ఊళ్లకు వెళ్ళినప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయమని ఎంత అప్రమత్తం చేసిన ప్రజలు నిర్లక్ష్యంగానే ఉంటున్నారని పోలీసులు అంటున్నారు..

వెలివేయాలని చూడడం తెలివితక్కువతనం అనుకోవాలా? మూర?త్వం అనుకోవాలా? అతి తక్కువ జీతాలతో రెక్కలు ముక్కలు చేసుకుని పనిచేసిన వలసదారులను దేశం పైకి దండెత్తిన ఆక్రమణ దారులుగా చిత్రించడం ట్రంప్‌కే చెల్లింది. బ్రెజిల్‌కు చెందిన 88 మంది వలసదారులను చేతులకు బేడీలు, కాళ్లకు సంకెళ్లు వేసి పంపిన తీరుపై ప్రపంచవ్యాపితంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. బాత్‌రూమ్‌కు సైతం వెళ్లే పరిస్థితి లేకుండా%ొ% మంచినీళ్లు సైతం ఇవ్వకుండా%ొ% ఎసి నిలిపివేసి వలసదారులను ఉగ్రవాదులు, నేరస్తుల్లా ట్రీట్ చేయడం అత్యంత గర్హనీయం.

రెడ్ ఇండియన్లను తరిమేసి యూరప్ తదితర దేశాలకు చెందిన శ్వేత జాతీయులు అక్కడ పాగా వేశారు. ఆఫ్రికన్ దేశాల నుంచి బానిసలను తీసుకొచ్చి వారితో వెట్టి చాకిరీ చేయించుకున్న చరిత్ర అమెరికాది. దాదాపు 35 కోట్ల యుఎస్‌ఎ జనాభాలో మూడు కోట్ల మంది వరకూ వలసదారులే. ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్ తాత ఫ్రెడరిక్ ట్రంప్ కూడా బవేరియా, జర్మనీ మూలాలుండి వలస వచ్చిన వాడే. విద్వేష విషం చిమ్మే మితవాదమే అజెండాగా కలిగిన రిపబ్లికన్ పార్టీ తరపున ఎన్నికైన ట్రంప్.. మహా కుబేర సామ్రాజ్యాన్ని సృష్టించేందుకు వలసదారుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారు.. అధికారంలోకి వచ్చిన వెంటనే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ఇచ్చిన కార్యనిర్వాహక ఉత్తర్వుల పట్ల అమెరికా లోపల, వెలుపల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 1868లో14వరాజ్యాంగ సవరణ ద్వారా అమలులోకి వచ్చిన చట్టం ప్రకారం.. అమెరికాలో జన్మించిన వారికి జన్మతహ పౌరసత్వం లభిస్తుంది. ఈ చట్టాన్ని రద్దు చేస్తూ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమంటూ సియాటెల్, వాషింగ్టన్ కోర్టులు ఇప్పటికే నిలిపివేశా యి. 22 రాష్ట్రాలు, 200కిపైగా కార్మిక సంఘాలు ఈఉత్తర్వులను సవాల్ చేస్తూ కోర్టులను ఆశ్రయించాయి. ట్రంప్ ఆదేశాలు అమలు కావాలంటే.. ఇవన్నీ తేలి సుప్రీంకోర్టు కూడా ఆమోదించాల్సి ఉంటుంది. ఇదంతా అయ్యేది కాదని రాజ్యాంగ



నిపుణులు చెబుతున్నారు. వలసదారులను తీవ్ర అభద్రతకు గురిచేసి, తద్వారా మరింత కారుచౌకగావారి శ్రమనుకార్పొరేట్‌సంస్థలు దోచుకోవడంఅంతర్లీనంగా ఉన్నపన్నాగం. అక్కడికార్మిక,ఉద్యోగ సంఘాలు సైతం ట్రంప్ తీరును తీవ్రంగా తప్పుపడుతున్నాయి. ఈ పరిణామాలతో తెలుగు వారు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదిక ప్రకారం 2024 నాటికి ఏడు లక్షల 25 వేల మంది భారతీయులు అమెరికాలో ఉన్నారు. వారిలో 20 వేల మందికి పైగా సరైన పత్రాలు లేకుండా ఉంటున్నారని అంచనా. మైడియర్ ఫ్రెండ్ అంటూ ప్రధాని మోడీ ట్రంప్‌ను అభినందించారు. తాజాగా ఆయనతో ఫోన్‌లో కూడా సంభాషించారు. ఈ సంభాషణలో అమెరికా నుంచి పంపడానికి సిద్ధంగా ఉన్న వేలాది మంది భారతీయ వలసదారులకు సంబంధించిన ఊసే లేదు. పైగా చైనా, భారత్, బ్రెజిల్ తదితర దేశాలు అధికంగా సుంకాలు విధిస్తున్నాయంటూ ట్రంప్ రుసరుసలాడుతున్నాడు. అమెరికాకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న అపర కుబేరులుసహా అమెరికన్లందరిపై విధించే ఆస్తి పన్నును రద్దు చేసి, ఆ లోటును ప్రపంచ దేశాలపై సుంకాలు అధికంగా వసూలు చేయడం ద్వారా భర్తీ చేస్తామని తెంపరి ట్రంప్ బహిరంగంగానే ప్రకటించాడు. మితవాద అజెండా కలిగిన బిజెపి నేతృత్వంలోని మోడీ సర్కారు ట్రంప్ గత పాలనలో అంటకాగినా%ొ% ఇండియాకు ఒరిగిందేమీ లేదు. అడపా దడపా భారత్‌పై ఆంక్షల కొరడా ఝుళిపిస్తూనే ఉంది. హెచ్ 1 బి సహా వీసాలను కఠినతరం చేసింది. .అమెరికా ఇండో పసిఫిక్ వ్యూహంలో భాగమైన క్వాడ్ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న భారత్ ఈ ఏడాది చివరిలో సమావేశం నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అమెరికా ప్రయోజనాలే ఫస్ట్ అని ట్రంప్ ప్రకటించిన తరువాత కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమెరికాతో అంటకాగేందుకే ఇష్టపడుతోంది. ఇది మన దేశ ప్రయోజనాలకు ఎంతమాత్రం మంచిది కాదు. అమెరికా ప్రపంచ పోలీస్ పెత్తనాన్ని సహించేది లేదని మెక్సికో, కెనడా, బ్రెజిల్ ఇప్పటికే స్పష్టం చేశాయి. మదర్ ఆఫ్ డెమొక్రసీ అని లెక్చర్లిచ్చే మోడీ ప్రభుత్వం అమెరికా పట్ల లొంగుబాటు వైఖరిని విడనాడి స్వతంత్ర విదేశాంగ విధానం అనుసరించాలి. వలసదారుల విషయంలో అంతర్జాతీయ చట్టాలు, న్యాయ నియమాలను అమెరికా గౌరవించేలా ఒత్తిడి తీసుకురావాలి.

# మొగిలిగిద్ద అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి

**- జనవరి 31న సాయంత్రం నాలుగు గంటలకు పర్యటన ఖరారు**

**- సుమారు పదివేల మందితో మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150వ వార్షికోత్సవం**

**- కాంగ్రెస్ సర్కార్ లో విద్యా, వైద్యం, నిరుద్యోగ ఉపాధి పై దృష్టి**

**అభివృద్ధి విషయంలో భేషజాలాలకు పోవద్దు**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**



**షాద్ నగర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎంతో ఘన చరిత్ర కలిగిన మొగలిగిద్ద గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.బుధవారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మొగలిగిద్ద గ్రామ పెద్దలు, నియోజకవర్గ ఆయా మండలాల పార్టీల అధ్యక్షులు, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు.. ఈనెల 31న సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఖరారు అయిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సుమారు పదివేల మంది హాజరవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా జనాలు పెద్ద ఎత్తున ఆసక్తిగా చూస్తారని అయితే 150 వార్షికోత్సవ పాఠశాలకు సంబంధించిన విద్యాభివృద్ధి కార్యక్రమం కాబట్టి పదివేల మందితో 16 ఎకరాల్లో పర్యటన కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. సహజంగా ముఖ్యమంత్రి రాక సందర్భంగా గ్రామ అభివృద్ధి పై కొంత ఆసక్తి నెలకొని ఉంటుందని అయితే ముఖ్యమంత్రి గ్రామ అభివృద్ధి కోసం ఎలాంటి ప్రణాళిక చర్యలు తీసుకోవాలో ఆలోచించడం జరుగుతుందని, ప్రజల అంచనాలకు అనుగుణంగానే అభివృద్ధి ఉంటుందని శంకర్ స్పష్టం చేశారు. గ్రామ నివాసి ప్రొఫెసర్ హరగోపాల్ ఇంత వృద్ధాప్యంలో కూడా విద్య అభివృద్ధి కోసం పడుతున్న తాపత్రయం ఎంతో గొప్పదని అభివర్ణించారు. గత పదేళ్లలో మొగిలిగిద్దలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. 150 ఏళ్ల చరిత్ర కలిగిన పాఠశాల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఒక చరిత్ర కలిగిన గ్రామం అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతో గ్రామ అభివృద్ధి గ్రామ చరిత్ర దశ దిశల వ్యాపిస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

**మా పాలన "రబ్బర్ స్టాంపు" కాదు..:** గత పది ఏళ్లలో నియోజకవర్గంలో విద్య వైద్యం నిరుద్యోగుల ఉపాధి పూర్తిగా నిర్వీర్యమైందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. చరిత్ర కలిగిన మొగిలిగిద్దలాంటి గ్రామాలు పాఠశాల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్ అడగగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి 150 వార్షికోత్సవానికి వస్తున్నట్లు సమ్మతం తెలియజేయడం అభినందనీయమని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాంత అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ఎంతోమంది కృషి చేస్తున్నారని ఈ పాఠశాలలో చదువుకొని ఎంతో ప్రయోజకులైన వారు ఉన్నారని ముఖ్యమంత్రిగా బూరుగుల రామకృష్ణారావు, ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ గవర్నర్ సత్యనారాయణ రెడ్డి, ఇంకా విద్యుత్ శాఖ పోలీసు శాఖ రెవెన్యూ శాఖ విద్యాశాఖ ఇంకా అనేక ప్రైవేటు రంగాలలో కూడా ఎంతోమంది గొప్ప స్థితిలో ఉన్నవారు ఈ పాఠశాలలో చదువుకున్న వారు ఉన్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తమ ప్రభుత్వం విద్య వైద్యం నిరుద్యోగం ఉపాధి పట్ల చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. తన పాలన రబ్బర్ స్టాంపు మాదిరిగా కాదని ఎవరో చెబితే చేసేలా ఉండదని సొంత నిర్ణయాలతో ఒక ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గతంలో డిగ్రీ కళాశాల నిర్మాణం లోపాభిష్టంగా జరిగిందని, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని ఇంజనీర్ల వ్యవస్థ సరిగా లేకపోవడం నిర్మాణ లోపం స్పష్టంగా కనిపిస్తుందని గుర్తు చేశారు. అదేవిధంగా జూనియర్ కళాశాల భవన దుస్థితి పై మీడియా కథనం తనను ఆకర్షించిందని వెంటనే తాను చదువుకున్న కళాశాలకు ఏదైనా చేయాలని లక్ష్యంతో అందరి సహకారంతోనే ఈరోజు కళాశాల నిర్మాణం ప్రభుత్వ నిమిత్తం లేకుండా సొంతంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు.

**అభివృద్ధి విమర్శలను స్వాగతిస్తా.. :** నియోజకవర్గ అభివృద్ధి విషయంలో విమర్శలను తాను స్వాగతిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. అభివృద్ధి విషయంలో ప్రచార సాధనాలైన మీడియా ఎల్లప్పుడూ వాస్తవాలను ప్రతిబింబించాలని సూచించారు. అన్ని సమస్యలను వెలికి తీయాలని కోరారు. మీడియా నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రాజకీయాలను ప్రజలను చైతన్యవంతులను చేసే సాధనాలు మీడియా అని మీడియా గొప్పతనం విలువ తనకు ఎంతో నచ్చుతుందని మీడియాకు తను మొట్టమొదటి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో మీడియా కార్యాలముగ్గులై ఉండాలని పిలుపునిచ్చారు. మొగిలిగిద్ద ముఖ్యమంత్రి పర్యటన కోసం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కోరారు. మొగలిగిద్దకు ముఖ్యమంత్రి రాకతో ఆ గ్రామ రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని ఈ సందర్భంగా మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, జంగ నరసింహ యాదవ్, రాజు, గూడ వీరేశం, హరినాథ్ రెడ్డి, మొగలిగిద్ద గ్రామ పెద్దలు అనుమారి వెంకటయ్య, శ్యాంసుందర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, సీనియర్ నాయకులు రఘునాయక్, ఖాదర్ గోరి, దళిత నాయకులు జాంగారి రవి, నల్లమోని శ్రీధర్, సీతారాం, ప్రకాష్, సుకియ నాయక్, అంబటి రాజు తదితరులు పాల్గొన్నారు..

# లాభదాయక ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేయాలి..

**- రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆయిల్ పామ్ పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆలస్యం రామారావు పండిస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు.ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నరైతులతో కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎలాఉంది, ఆయిల్ పామ్ పంట సంవత్సరానికి ఎంత దిగుబడి



వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట వేసేందుకు ప్రభుత్వం మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయ కల్పనకు సబ్సిడీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర్ పంట పెట్టుబడులకు కొంత సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులు బాగు పడతారని, 4 సంవత్సరాల నుంచి ఆయిల్ పామ్ పంట వల్ల ఆదాయం రావడం ప్రారంభమవుతుందని, 7వ సంవత్సరంనుంచి పూర్తిస్థాయి పంటవస్తుందని,రైతులకు అద్భుతంగా ఆదాయం లభిస్తుందని, పరిసరాలలోని ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని చెరువులవద్ద శిఖం భూములుఆక్రమణలకు గురయ్యాయని రైతులు ఫిర్యాదు చేయగా, విచారణ చేసి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. చెరువుల కబ్జా, ఆక్రమణలపై విచారణ చేసి ఫిబ్రవరి 15 లోపు నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లను ఆదేశించారు. పామ్ ఆయిల్ పంట కోత యంత్రాలు సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ ద్వారా ఆయిల్ పామ్ పంట వెయ్యి ఎకరాలలో క్లస్టర్ ఉంటే రైతులకు లాభం అయ్యే విధంగా లేబర్ సరఫరా చర్యలు చేపడతామని అన్నారు. గ్రామంలో అర ఎకరం వరకు లీజ్ కు ఇస్తామని నెల రోజుల వ్యవధిలో క్లస్టర్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి అత్యాధునిక వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు సరఫరా చేసే ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాదా బైనామా దరఖాస్తులకు ప్రభుత్వం నుంచి వచ్చే పరిష్కారం మేరకు జిల్లాలో చర్యలు చేపడతామని అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ అధికారి జి నగేష్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ విల్సన్, గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ మేనేజర్ ఏ. రామకృష్ణ, టి.ఎస్.ఎం.ఐ.పీ నాగమణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసింది. ప్రస్తుతం ఎక్కువగా బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే అన్ని పనులు చక్కబెట్టుకుంటున్నారు. అయితే, ఏవైనా ఆర్థిక సంబంధిత పనుల కోసం తప్పనిసరిగా బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. ఈ క్రమంలో బ్యాంకులకు వెళ్లే ముందు ఏయే రోజుల్లో బ్యాంకులు పని చేస్తాయి ? ఎప్పుడు సెలవులుంటాయో తెలుసుకోవడం ముఖ్యం. లేకపోతే ఇబ్బందులుపడే అవకాశం ఉంటుంది. సాధారణ సెలవులతో పాటు పండుగ సెలవులు కలుపుకొని ఫిబ్రవరిలో బ్యాంకులకు 14 రోజులు సెలవులు ఉంటాయి.బ్యాంకులు మూసి ఉన్నా మొబైల్, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, యూపీఐ సేవలు 24గంటలు పని చేస్తూనే ఉంటాయి. వీటితో డబ్బులు పంపేందుకు అవకాశం ఉంటుంది. ఇక నగదును తీసుకునేందుకు ఏటీఎంలు సైతం అందుబాటులో ఉంటాయి. పలు బ్యాంకులు క్యాష్ డిపాజిట్ మిషన్లను సైతం అందుబాటులోకి తీసుకువచ్చాయి. దాంతో డబ్బులను ఖాతాల్లో జమ చేసుకునేందుకు వీలుంది. పలు సేవల కోసం బ్యాంకులకు వెళ్లే అవసరం ఉంటుంది. ఆ సమయంలో బ్యాంకులకు సంబంధించిన సెలవుల సమాచారం ఉంటే.. ముందస్తుగానే పనులన్నీ చక్కబెట్టుకునేందుకు ఛాన్స్ ఉంటుంది.



ఫిబ్రవరిలో బ్యాంకుల సెలవులు ఇవే..: ఫిబ్రవరి 2 : ఆదివారం కావడంతో దేశవ్యాప్తంగా బ్యాంకుల మూసివేత. ఫిబ్రవరి 3 : సరస్వతి పూజ సందర్భంగా అగర్తలలో బ్యాంకులకు హాలీడే. ఫిబ్రవరి 8 : రెండో శనివారం సందర్భంగా సెలవు. ఫిబ్రవరి 9 : ఆదివారం సందర్భంగా హాలీడే. ఫిబ్రవరి 11 : థై పోసమ్ సందర్భంగా చెన్నైలో మూసివేత. ఫిబ్రవరి 12 : శ్రీరవిదాస్? జయంతి నేపథ్యంలో షిమ్లాలో సెలవు. ఫిబ్రవరి 15 : లుయ్ గై ని పండుగ సందర్భంగా ఇంఫాల్‌లో హాలీడే. ఫిబ్రవరి 16 : ఆదివారం కావడంతో దేశవ్యాప్తంగా బ్యాంకుల బంద్. ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా ముంబయి, నాగ్‌పూర్‌లో సెలవు. ఫిబ్రవరి 20 : స్టేట్‌హుడ్ డే సందర్భంగా అరుణాచల్‌ప్రదేశ్ ఈటానగర్‌లో బ్యాంకులకు సెలవు. ఫిబ్రవరి 22 : నాలుగో శనివారం కావడంతో బ్యాంక్‌లకు సెలవు. ఫిబ్రవరి 23 : ఆదివారం బ్యాంకుల మూసివేత. ఫిబ్రవరి 26 : మహాశివరాత్రి సందర్భంగా ఏపీ, తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో సెలవులు. ఫిబ్రవరి 28 : లోసర్ సందర్భంగా గ్యాంగ్‌టక్‌లోని బ్యాంక్‌లకు సెలకు హాలీడే.

ప్రజాస్వామ్యమని, రాజకీయాల్లోకి వచ్చే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. నిశాంత్ కుమార్ నవ యువకుడు.. ఆయన రాక బీహార్ అభివృద్ధికి ఊపునిస్తుందన్నారు. ఆయన రాజకీయ రంగ ప్రవేశాన్ని స్వాగతిస్తానని చెప్పారు.బీహార్ సీఎం నితీష్ కుమార్, ఆయన ధివంగత భార్య మంజు సింగ్‌ల ఏకైక కుమారుడు నిశాంత్ కుమార్. ఆయన వయసు 38 ఏళ్లు. ప్రస్తుతం ఆయన రాజకీయాలు, టీవీ డిబేట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ వస్తున్నారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజినీరింగ్ డిగ్రీ చదివారు. జనవరి 8న, నిశాంత్ కుమార్ తన స్వస్థలమైన భక్తియార్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తన తండ్రితో కలిసి కనిపించాడు. ఆ సమయంలో, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఏఆజ, తన తండ్రికి ఓటు వేయాలని కోరారు. తద్వారా రాష్ట్రంలో మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.భక్తియార్‌పూర్‌లో జరిగిన కార్యక్రమం తర్వాత, నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావచ్చని జేడీయూ సీనియర్ నాయకుడు, బీహార్ మంత్రి శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై నిశాంత్‌కుమార్‌కు పూర్తి అవగాహన ఉందని, ఆయన ప్రగతిశీల యువకుడని చెప్పారు. ఆయనలాంటి ఆలోచనలు ఉన్న యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. అదే సమయంలో.. నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని జేడీయు పార్టీ కార్యకర్తలు చాలా కాలం నుంచి



కోరుతున్నారు.దీనికి ముందు, నిశాంత్ కుమార్ చివరిసారిగా 2015లో తన తండ్రి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. అప్పట్లో ఆయన రాజకీయాల్లోకి వచ్చే యోచన లేదని స్పష్టంచేశారు. తనకు రాజకీయాలపై ఆసక్తి లేదని, ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించాలని ఎంచుకున్నట్లు తెలిపాఅయితే ఇప్పుడు నిశాంత్ కుమార్ రాజకీయ అరంగేట్రానికి రంగం సిద్ధమయ్యిందన్న ఊహాగానాలు బీహార్ రాజకీయాల్లో జోరుగా సాగుతున్నాయి. వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన చురుకైన పాత్ర పోషిస్తారని ప్రచారం జరుగుతోంది. నిశాంత్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని నితీష్ కుమార్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై జేడీయు లేదా నితీష్ కుమార్ నుంచి దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.బీహార్ అసెంబ్లీకి ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్ నెలలో ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో మొత్తం 243 స్థానాలు ఉండగా.. మరోసారి అక్కడ అధికార పగ్గాలు సొంతం చేసుకోవాలని ఎన్డీయే ఉవ్విళ్లూరుతోంది.

# మున్సిపల్ రచ్చ...




**కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం గడువు ముగిసింది. ముగింపు సందర్భంగా కార్పొరేటర్లకు కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సన్మానం ఏర్పాటు చేయగా బిఆర్ఎస్ కార్పొరేటర్ నిరసన ఆందోళన స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. ఐదేళ్ళ పాలనలో విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం సహజమే అయినా చివరి సమావేశం రోజున ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని పదవి కాలం ముగిసిన రోజున కలిసిపోతుంటారు.రాజకీయంగా నొప్పించే విధంగా మాట్లాడినట్టయితే క్షమపణలు చెప్పుకుని తమ పదవి కాలంలో జరిగిన అనుభవాలను నెమరువేసుకోవడం సహజం. కానీ కరీంనగర్ కార్పొరేషన్ చివరి సమావేశం రచ్చరచ్చగా సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.మేయర్ వై.సునీల్ రావు నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్ ను వీడి బిజెపిలో చేరడంతో బిఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన ఆందోళన వ్యక్తం చేశారు. మేయర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళా కార్పొరేటర్ భర్తలను సమావేశంలోకి అనుమతించకుండా గేటు వద్దనే పోలీసులు అడ్డుకోవడం పై నిరసన తెలిపారు. నిరసన ఆందోళనతో మహిళా కార్పొరేటర్ ల భర్తలను సమావేశంలోకి అనుమతించారు.కాషాయ కండువా వేసుకుని మేయర్.. కార్పోరేటర్‌లను సన్మానించడాన్ని వ్యతిరేకించారు. సాంప్రదాయ పద్దతిలో మేయర్ గౌను వేసుకోకుండా కాషాయ కండువా కప్పుకుని సన్మానం చేయడం అవమానకరంగా భావిస్తు సమావేశం నుండి బిఆర్ఎస్ కార్పోరేటర్ లు వాకౌట్ చేశారు.కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. సాంప్రదాయాన్ని మేయర్ కాలరాస్తున్నాడని కాషాయ కండువా వేసుకొని సన్మానించడాన్ని వ్యతిరేకించామని మాజీ మేయర్ రవీందర్ సింగ్ తెలిపారుమేయర్ వై.సునీల్ రావు బిఆర్ఎస్ ను వీడి బిజెపిలో చేరడంతో బిఆర్ఎస్ కార్పోరేటర్ లు నిరసన మధ్య కౌన్సిల్ చివరి సమావేశం అట్టుడికింది. పదవి కాలం ముగింపు సందర్భంగా కార్పొరేటర్ ల సన్మానానికి సమావేశాన్ని పరిమితం చేయగా మేయర్ తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన ఆందోళన వ్యక్తం చేసి సన్మానాన్ని బహిష్కరించారు.బిఆర్ఎస్ తీరు నచ్చక అభివృద్ధి బిజెపి ద్వారానే సాధ్యమని బిజెపి లో చేరితే ఎమ్మెల్యే మెప్పు కోసం కొందరు అలజడి సృష్టించారని మేయర్ విమర్శించారు. ఎవరు ఏమనుకున్నా, గడిచినా ఐదేళ్ళలో మునుపెన్నడు లేనంతగా అభివృద్ధి చేశామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మెజార్టీ డివిజన్ లను బిజెపి కైవసం చేసుకుని కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరవేస్తామని మేయర్ స్పష్టం చేశారు.బిఆర్ఎస్ బిజెపి మధ్య పార్టీ ఫిరాయింపు వార్ జరుగుతుండగా కాంగ్రెస్ ఎంఐఎం కార్పొరేటర్ లు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేశారు. రాబోయే ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలిచి కార్పొరేషన్ కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ కార్పొరేటర్లు అంటే, తమ మద్దతుతోనే ఎవరైనా మేయర్ అవ్వడం లేదా తామే మేయర్ కావడం జరుగుతుందని ఎంఐఎం కార్పొరేటర్ లు అన్నారు.ఏనాడూ లేని విధంగా కరీంనగర్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున మోహరించిన పోలీసు బలగాల నడుమ చివరి సమావేశం, సన్మానాన్ని మున్సిపల్ అధికారులు నిర్వహించారు. పోలీసుల తీరు, మున్సిపల్ అధికారుల వైఖరిపై బిఆర్ఎస్ కార్పోరేటర్ లు ఆందోళన వ్యక్తం చేశారు.కొత్త సాంప్రదాయానికి ఈ కౌన్సిల్ సమావేశం తెరలేపిందని అభిప్రాయపడ్డారు. కౌన్సిల్ పాలకవర్గం గడువు ముగుస్తున్న తరుణంలో మేయర్ పార్టీ మారడం, చివరిది సమావేశం సాంప్రదాయానికి విరుద్ధంగా నిర్వహించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# సనాతన ధర్మరక్షణకు శంకరాచార్యుల తీర్మానాలు



ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళా సందర్భంగా.. దేశంలోని హిందూ ధర్మాలకు చెందిన ముగ్గురు శంకరాచార్యులు భేటీ అయ్యారు. ఆ చరిత్రాత్మక భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వాళ్లు సంయుక్త ప్రకటన జారీ చేశారు. సనాతన ధర్మరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. గో వధను ఆపేయాలని ధర్మాదేశం ఇచ్చారు. గోవును దేశమాతగా ప్రకటించాలని తీర్మానించారు. దేశ ఐక్యత, సమగ్రత.. సనాతన సంప్రదాయ పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను పేర్కొన్నారు. కుంభమేళా సమయంలో ప్రయాగ్‌రాజ్‌ను విజిట్ చేయాలని సనాతన ధర్మ ఫాలోవర్లకు శంకరాచార్యులు పిలుపునిచ్చారు.

మూడు ప్రముఖ పీఠాలకు చెందిన శంకరాచా ర్యులు భేటీ కావడం ఇదే మొదటిసారి. శృంగేరి శారదా పీఠంకు చెందిన విధు శేఖర భారతి, ద్వారకా శారదా పీఠానికి చెందిన సదానంద సరస్వతి, జ్యోతిర్ మఠానికి చెందిన అవిముక్తేశ్వరానంద సరస్వతి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముగ్గురు శంకరాచార్యులు సంయుక్తంగా ప్రకటన రిలీజ్ చేశారు. సనాతన సంస్కృతి వృద్ధి, రక్షణపై 27 మార్గదర్శకాలను రిలీజ్ చేశారు.

సంస్కృత భాష ప్రాముఖ్యతపై దృష్టి పెట్టాలని శంకరాచార్య సదానంద సరస్వతి తెలిపారు. గోవును దేశమాతగా గుర్తించాలని కోరుతూ శృంగేరి పీఠాధిపతి విధు శేఖర భారతి తెలిపారు. సంస్కృత విద్య ప్రమోషన్ కోసం కేంద్రం నిధుల్ని కేటాయించాలని అవిముక్తేశ్వ రానంద సరస్వతి తెలిపారు. నదులు, కుటుంబ వ్యవస్థ సంరక్షణ గురించి శంకరాచార్యులు ప్రకటన చేశారు.



## జనవరి 31న ద్విచక్ర వాహనాల వేలం

### ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ ఎన్.నరేందర్

**పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి29,:** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, పెద్దపెల్లి పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జనవరి 31న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ ఎన్.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొహిబిషన్ చట్టం ప్రకారం సీజ్ చేసిన తొమ్మిది ద్విచక్ర వాహనాలను జనవరి 31న వేలం వేస్తున్నామని, ఈ వేలంలో పాల్గొనాలనుకునే ఆసక్తి గల వారు ఈ నెల 31న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ధరావత్ డబ్బులు చెల్లించి రసీదు తీసుకోవాలని, ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం కార్యక్రమం ఉంటుందని,వాహనాల గురించి ఏదైనా సందేహం ఉంటే పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించవచ్చని ఎన్.నరేందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాడి పంటలా? పరిశ్రమలా?

'పల్లెటూరు మన భాగ్యసీమరా.. పాడి పంటలకు లోటు లేదురా..' అనే పాట పాతబడిపోయింది. భాగ్యనగరం చుట్టూ పచ్చదనం పోయి పొగ గొట్టాలతో ఆకాశం కారుమబ్బుల్లో చిక్కుకునేలా ఉంది. పారిశ్రామికీకరణ ఫలితంగా రైతు పడే బాధలను 'దో బీఘా జమీన్' సినిమాలో బిమల్ రాయ్ ఆనాడే చూయించారు. ఫ్యాక్టరీకి తన స్థలం పోకుండా తిప్పలు పడిన రైతుకు చివరికి భంగపాటే మిగులుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ వెళ్లి తెలంగాణలో లక్షాఎనభై వేల కోట్ల రూపాయలతో విలువైన పరిశ్రమల స్థాపనకు ఒప్పందాలు కుదుర్చుకొని వచ్చాక రేపటి తెలంగాణ రూపం గురించి మన రైతులకు అలాంటి భయమే పట్టుకున్నది. సీఎం రేవంత్ తీసుకువచ్చిన ఒప్పందాలకు సరిపడా నేల ప్రభుత్వం దగ్గర ఉన్నదా లేక రైతుల పంట పొలాలే ఆయనకు అప్పగించాలా అనేది నేడు ప్రధా న సమస్య. ప్రజల అంగీకారం లేకుండా భూసేకరణ చేయడం చట్టబద్ధం కాదు. ఈ నేపథ్యంలో కొత్తగా తెచ్చిన ఒప్పందాలపై ప్రభుత్వ సంబురం చూస్తుంటే పల్లెలు రణరంగాలు అయ్యేకాలం దగ్గరలోనే ఉన్నట్టు అనిపిస్తున్నది.

ఇదివరకటి కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చింది. పంట భూములకు నీటి సౌకర్యం కోసం ఎంతో కృషిచేసింది. 2014 నుంచి వివిధ నీటి పారుదల ప్రాజెక్టుల కోసం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసింది. దానివల్ల పంటల వైవిధ్యం, విస్తీర్ణం పెరిగింది. 2014లో 62 లక్షల ఎకరాలకు సాగు నీరందితే 2023 నాటికి ఆ విస్తీర్ణం కోటి 35 లక్షల ఎకరాలకు పెరిగింది. అంటే కొత్తగా 70 లక్షల ఎకరాలకు కొత్తగా నిర్మించిన 24 ప్రాజెక్టుల ద్వారా నీటి వసతి కల్పించబడింది. వరి దిగుబడి 2014లో 68 లక్షల మెట్రిక్ టన్నులుంటే 2023 నాటికి 2 కోట్ల 49 లక్షల టన్నులకు చేరింది. గ్రౌండ్ వాటర్ లెవెల్ 56 శాతం పెరిగింది. నిజానికి గత పదేండ్లలో సాధించిన వ్యవసాయ ప్రగతి ఇంకా ముందుకుసాగాలి. దీనికి భిన్నంగా పరిశ్రమలకు ఆ నేలను వినియోగిస్తే ఇంత ఖర్చు, శ్రమ వృథా అయిపోతాయి.

పంట చేలు కాకుండా ప్రభుత్వం దగ్గర ఉన్న అదనపు భూములను పరిశ్రమలకు కేటాయించాలి. ముందుగా దాని లెక్క తేలాలి. ఆ విస్తీర్ణం, సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొనే ఈ ఒప్పందాలు చేసుకోవాలి. రైతుల అధీనంలో పంటలకు వీలుకాని చౌడు భూములేమైనా ఉ





ండే వారి అంగీకారంతో వాటిని సేకరించాలి. కోరుకున్న ధర, పిల్లలకు ఉద్యోగాలు అనే భ్రమలు కల్పించి లేదా బెదిరించి భూములు తీసుకుంటే రైతులు కొత్త కష్టాల్లో చిక్కుకుంటారు. నివాస భూమి, సాగు, ఉద్యానం, అడవి ఇలా భిన్న అవసరాల కోణంలో నేలను విభజించి పరిశ్రమలకు వీలుగా ఎంత లభ్యత ఉన్నదో సర్వే చేయాలి. ఒకవేళ ప్రభుత్వం వద్ద ఇప్పటికే ఆ గణాంకాలుంటే బయటపెట్టాలి. ఒప్పందాలు చేసుకొని వచ్చి మీ భూములు కావాలని రైతులపై ఒత్తిడి తెస్తే లగచర్ల తిరుగుబాటు అంతటికి విస్తరించవచ్చు.

పరిశ్రమలకు రవాణా, నీరు, వనరుల లభ్యత ప్రధాన అవసరాలు. నగరం చుట్టూ ఉన్న భూములనే పారిశ్రామికవేత్తలు కోరుకుంటారు. అందుకు హైదరాబాద్ చుట్టూ ఉన్న వందల గ్రామాలు ఖాళీ చేయించి వారిని దూర ప్రాంతాలకు తరలించే పరిస్థితి రావద్దు. అందుకు వారు ఒప్పుకొనే అవకా శం లేదు. ఒప్పుకొన్నవారికి నగరం మార్కెట్ ధర ప్రకారం వారికి పట్టణ ప్రాంతాల్లో ఎక్కు వ భూమిని ఇవ్వవలసి వస్తుంది. సాగు, నివాసం కొత్తగా ఏర్పాటుచేయాలి. నగరం చుట్టూ పరిశ్రమలు విస్తరిస్తే కాలుష్యం పెరుగుతుంది. ఇప్పటికే వాహన విష ఉద్గారాలతో నగరజీవుల ఆరోగ్యం దెబ్బతింటున్నది. ఫోర్త్ సిటీని నెట్ జీరోగా ఉంచితే మిగతా మూడు నగరాల ప్రజల పరిస్థితి మరింత దిగజారుతున్నది. దానికి ప్రత్యామ్నాయాలు సర్కారు ఏర్పాటుచేయాలి.

పంట భూములన్నీ పరిశ్రమలకు కట్టబె ట్టి, రైతు కుటుంబాలను రోడ్డున పడేయడం అభివృద్ధి కాదు. ఆ పరిశ్రమల్లో కుటుంబానికి ఒక ఉద్యోగం ఇచ్చినా.. అదేదో వాచ్‌మెన్ లాంటిదే ఉంటుంది. ఎందుకంటే, ఆ పరిశ్రమలకు అవసరమయ్యే నైపుణ్యాలు గల వాళ్లు ఆ కుటుంబాల్లో ఉండరు. ప్రైవేట్ రంగానికి ఎప్పుడూ సొంత ప్రయోజనాలే ప్రధానం. ఇచ్చిన మాట నిలుపుకోదు. అనంతపురంలోని కియా కార్ల ఫ్యాక్టరీ భూములు కోల్పోయినవారికి ఉపాధి కల్పించకుండా ఇప్పటికీ తిప్పుకొంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా కంపెనీ ఉద్యోగాల విషయానికొస్తే ఉద్యోగ భద్రత అసలే ఉండదు. పని గంటలు వారిష్టమే. మన కార్మిక చట్టాలు, ఉద్యోగ సం ఘాలు అక్కడ చెల్లవు. కంపెనీ ఉద్యోగం అనగానే సంబురపడేంత సీనేమీ అక్కడ లేదు. ఒకప్పుడు నగరం చుట్టూ పండ్ల తోటలు, కూరగాయలు, పూల సాగు ఉండేది. ఇప్పుడు వందల కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్నాయి. ఇప్పటికే హైదరాబాద్ చుట్టూ ఉన్న ఎన్నో గ్రామాల వ్యవసాయ భూములు ఐటీ పరిశ్రమలకు ధారాదత్తమయ్యాయి. వాటివల్ల గ్రామీణులకు దక్కింది కూలి బతుకే. చెన్నై, ముంబై మాదిరిగా హైదరాబాద్ పారిశ్రామిక కేంద్రంగా మారితే భాగ్యనగర శోభ నే మంటగలిసిపోతుంది. నగర పచ్చదనం, చుట్టూ అడవి, పంటలు కోటి మందికి ప్రాణవాయువును అందిస్తున్నాయి. అంతకుమించి ప్రయోజనం ప్రజలు ఆశించడం లేదు. దావోస్‌లో జరిగిన డబ్ల్యూఈఎఫ్ వార్షిక సదస్సుకు మన దేశం నుంచి మూడు రాష్ట్రాల సీఎంలే పాల్గొన్నారు. తెలంగాణ, ఏపీతో పాటు మహారాష్ట్ర ఇందులో ప్రాతినిధ్యం వహించింది. దేశంలోని మిగతా రాష్ట్రాల పెద్దలు ఈ సదస్సులకు ఎందుకు వెళ్లలేదు, వెళ్తే వారికి కూడా ఒప్పందాలు దొరికేవి కదా! సాగుభూమి రక్షణ, కాలుష్య నియంత్రణ ముఖ్యం అనుకొనేవారు సమతుల్యతను పాటిస్తారు. అది నేటి తెలంగాణ అవసరం.

యదార్థవాది తెలుగు దినపత్రిక

గురువారం 30-01- 2025

# చెప్పకనే చెప్పింది..!



అగ్ర తారలు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న రిలేషన్‌లో ఉన్నట్లు గత కొంతకాలంగా వార్తలొస్తున్నాయి. అయితే తామిద్దరం మంచి మిత్రులం మాత్రమేనని ఈ జంట అనేక సందర్భాల్లో స్పష్టం చేశారు. అయినా వారిద్దరి రిలేషన్‌కు సంబంధించిన వార్తలు మాత్రం ఆగడం లేదు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రష్మిక మందన్న తన భాగస్వామి గురించి మాట్లాడిన మాటలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నానని కన్‌ఫర్మ్ చేసిన రష్మిక మందన్న.. భాగస్వామి పేరును మాత్రం చెప్పడానికి ఇష్టప డలేదు. ఇదే ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది రష్మిక మందన్న. ఈ ప్రపంచంలో తన ఇల్లు అత్యంత అనందకరమైన ప్రదేశమని చెప్పింది. 'సక్సెస్, ఫెయిల్యూర్స్ వస్తూపోతుంటాయి. కానీ ఇల్లు ఇచ్చే ఆనందం శాశ్వతం. నేను ఎప్పటికీ ఓ బాధ్యత కలిగిన కుమార్తె ను, సోదరిని, భాగస్వామిని కూడా. వీరి చుట్టూ కలబోసిన జీవితానికి నేను ఎంతో విలువిస్తాను' అని రష్మిక మందన్న చెప్పింది. ఈ ఇంటర్వ్యూలో తన భాగస్వామి గురించి రష్మిక మందన్న ప్రత్యేకంగా ప్రస్తావించడంతో తన ప్రేమవ్యవహారం గురించి చెప్పకనే చెప్పిందని సోషల్‌మీడియాలో నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

## మణిరత్నం ఛాన్స్ ఇస్తే వదులుకోను అంటున్న ప్రియమణి



సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా పేరు సంపాదించిన ప్రియమణి, పెళ్లి తర్వాత కొంత కాలం సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చి మంచి అవకాశాలతో సత్తా చాటుతోంది. సినిమాలతో పాటు, వెబ్ సిరీస్‌లు, టీవీ షోలను కూడా చేయడంతో బిజీగా ఉన్న ప్రియమణి, హిందీలో 'ఫ్యామిలీ మ్యాన్ 3' వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. ఇది త్వరలో విడుదల కానుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, ప్రముఖ దర్శకుడు మణిరత్నంపై ఆరాధన వ్యక్తం చేసింది. "మణిరత్నం గారి సినిమాలో నటించడం ఎంతో అదృష్టం" అని ప్రియమణి పేర్కొంది. ఆమె మాటల్లో, "మణిరత్నం గారు సినిమా చేయమంటే, ఏ హీరోయిన్ కూడా ఆ అవకాశాన్ని వదులుకోదు" అని చెప్పింది."ఆయన సినిమాల్లో ఛాన్స్ వస్తే, కమిట్ అయిన వేరే సినిమాలను కూడా వదులుకోవడానికి నేను సిద్ధమే" అని ప్రియమణి చెప్పింది. ఆమె మాట్లాడుతూ, "మణిరత్నం గారు ఫోన్ చేస్తే, నేను ఎప్పుడూ ఆయన కోసం సిద్ధంగా ఉంటాను'' అని చెప్పింది. ప్రియమణి, "మణిరత్నం గారు హీరోయిన్లకు చాలా ప్రత్యేకంగా ఉంటారు. ఆయన తమను తెరపై చాలా అందంగా చూపిస్తారు" అని సైతం చెప్పింది. "దక్షిణాదిలో లెజెండరీ డైరెక్టర్లు అయితే చాలా మంది ఉన్నారు. కానీ, మణిరత్నం గారు వారి జాబితాలో ఒక అగ్రగణ్యుడు" అని ఆమె తెలిపారు. ప్రియమణి యొక్క ఈ వ్యాఖ్యలు, మణిరత్నం గారిపై ఆమెకు ఉన్న గౌరవాన్ని స్పష్టం చేస్తున్నాయి. మణిరత్నం, తన సినిమాల్లో కథ, గౌరవం, అద్భుతమైన సృజనాత్మకతతో స్టార్ హీరోయిన్లను తెరపై నృత్యభరితంగా చూపిస్తాడు. ప్రియమణి, తన కెరీర్‌లో మణిరత్నం గారితో పనిచేసేందుకు ఆసక్తి చూపిస్తూ, రీ ఎంట్రీ తర్వాత మరిన్ని అద్భుతమైన అవకాశాలను తన లైఫ్‌లో తీసుకొస్తోంది.

## మరోసారి రామ్ గోపాల్ వర్మకు నోటీసులు..



హైదరాబాద్: వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు మరోసారి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఫిబ్రవరి 4న విచారణకి హాజరు కావాలని ఒంగోలు పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు రూరల్ సీఐ శ్రీకాంత్ రామ్ గోపాల్ వర్మ వాట్సప్‌కి నోటీసు పంపారు. విచారణకు హాజరు కావాలని పలుమార్లు నోటీసులు పంపినా పలు కారణాలు చెప్తూ విచారణకు వెళ్లకుండా ఉన్నారు వర్మ. ఆ విషయంలో ఒంగోలు పోలీసులు సీరియస్‌గా ఉన్నారు. వర్మ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఫోటోలు మార్ఫింగ్ చేసి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. నవంబర్ 10న వర్మపై మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. నవంబర్ 19, 25 తేదీల్లో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా విచారణకి హాజరు కాకుండా కొద్ది రోజులు వర్మ అజ్ఞాతంలోకి వెళ్లారు. ఇక, చాలాకాలంగా ఈ కేసులో విచారణ కొనసాగుతోంది. ఇంతకు ముందు కూడా ఈ కేసు విషయంపై ఒంగోలు పోలీసులు ఆర్జీవీకి నోటీసులు అందించారు. కానీ అప్పుడు ఆయన విచారణకు హాజరు కాలేదు. హాజరు కాలేననే విషయాన్ని లాయర్ ద్వారా చెప్పించారు. ఇప్పుడు మరోసారి ఇదే విషయంపై పోలీసులు వర్మకు నోటీసులు పంపించారు. ఫిబ్రవరి 4న తప్పకుండా విచారణకు హాజరు కావాల్సిందే అని తెలిపారు. ఇప్పటివరు ఈ కేసు విషయంలో ఒక్కసారి కూడా విచారణకు హాజరు కాలేదు వర్మ. అందుకే ఆయనపై పోలీసులు సీరియస్‌గా ఉన్నారు. మరి ఈసారి నోటీసులకు అయినా ఆయన సీరియస్‌గా స్పందించి విచారణకు హాజరు అవుతారేమో చూడాలి.




## దిల్ రాజుతో మరో సినిమా పై స్పందించిన రామ్ చరణ్ టీం..



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన లేటెస్ట్ చిత్రం 'గేమ్ చేంజర్' బాక్స్ ఆఫీస్ వద్ద భారీ అంచనాల నడుమ విడుదలై ఘోరమైన డిజాస్టర్ ఫ్లాప్ గా నిల్చిన సంగతి తెలిసిందే. సాధారణంగా తన సినిమాలకు భారీ బడ్జెట్స్ పెట్టకుండా, చాలా మీడియం బడ్జెట్ లో సినిమాలు తీసే నిర్మాత దిల్ రాజు , ఈ చిత్రానికి దాదాపుగా 400 కోట్ల రూపాయిలు ఖర్చు చేశాడు. కేవలం పాటల కోసమే ఆయన 80 కోట్ల రూపాయిలు ఖర్చు చేశాడట. తన కెరీర్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ చిత్రాన్ని తన 50వ చిత్రంగా ప్రమోట్ చేసుకుంటూ విడుదల చేసాడు. బాక్స్ ఆఫీస్ దగ్గర ఇప్పటి వరకు ఈ సినిమాకి 210 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లు వచ్చాయి. బ్రేక్ ఈవెన్ అవ్వాలంటే కచ్చితంగా మరో 250 కోట్ల రూపాయిలు రాబట్టాలి. థియేట్రికల్ రన్ దాదాపుగా ముగింపుకి వచ్చేయడంతో అది అసాధ్యం అనే చెప్పాలి. అయితే ఈ సినిమా ద్వారా దిల్ రాజు కి భారీ నష్టాలు రావడంతో, రామ్ చరణ్ మరో సినిమా ఆయనతో ఉచితంగా చేస్తానని మాట ఇచ్చినట్టు గత వారం రోజులుగా సోషల్ మీడియా లో ప్రచారం జరుగుతుంది. దీనిపై సపందించిన రామ్ చరణ్ టీం, అందులో ఎలాంటి వాస్తవం లేదంటూ స్పష్టం చేసింది. రామ్ చరణ్ ప్రస్తుతం తన దృష్టిని మొత్తం బుచ్చి బాబు సినిమా మీద, అదే విధంగా త్వరలో సుకుమార్ తో చేయబోతున్న సినిమా మీద పెట్టాడని, ఈ రెండు సినిమాల మీద తప్ప, ఆయన మరో సినిమాకి ప్రస్తుతం ఒప్పుకోలేదని, ఏదైనా ఉంటే అధికారికంగా చెప్తారని, అప్పటి వరకు నమ్మొద్దు అంటూ చెప్పుకొచ్చారు. దీంతో రూమర్స్ కి ఒక్కసారిగా చెక్ పడింది. రేపటి నుండి బుచ్చి తో చేస్తున్న సినిమాకి సంబంధించిన కొత్త షెడ్యూల్ హైదరాబాద్ లో మొదలు కానుంది. ఈ షెడ్యూల్ లో రామ్ చరణ్ కూడా పాల్గొనబోతున్నాడు.

ఈ చిత్రం లో హీరోయిన్ గా జాన్వీ కపూర్ నటిస్తుండగా, రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. షూటింగ్ కార్యక్రమాలు సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసి, అక్టోబర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రం తన కెరీర్ లో రంగస్థలం ని మించిన సినిమా అవుతుందని, క్యారక్టర్ అంత అద్భుతంగా వచ్చిందంటూ రామ్ చరణ్ ఒక ఇంటర్వ్యూ లో చెప్పుకొచ్చాడు. ఈ చిత్రానికి 'పెద్ది' అనే టైటిల్ పెడితే ఎలా ఉంటుంది అని పరిశీలిస్తున్నారు. గ్రామీణ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కే ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ కూడా నటిస్తాడని టాక్ వినిపిస్తుంది. ఇందులో ఎంత మాత్రం నిజం ఉందో చూడాలి. ఈ చిత్రం లో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ రామ్ చరణ్ కి కోచ్ గా నటిస్తున్నాడు.

## అఖీరా తో సినిమా చేస్తానంటున్న దర్శకుడు విష్ణువర్ధన్



పవన్ కల్యాణ్ తనయుడు అకీరాతో సినిమా చేయాలని కోలీవుడ్ దర్శకుడు విష్ణువర్ధన్ చెప్పినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి.పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కించిన 'పంజా' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన దర్శకుడు విష్ణువర్ధన్.ఇప్పుడు ఆయన తాజా చిత్రం 'ప్రేమిస్తావా' ఈ నెల 30న విడుదల కాబోతుంది.ఈ నేపథ్యంలో, విష్ణువర్ధన్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. కొద్ది రోజుల క్రితం, అకీరాతో ఆయన సినిమా తీసే ఉద్దేశం ఉందని ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిపై, మీడియా వారు ఆయన్ను ప్రశ్నించారు''అకీరాతో 'పంజా' సీక్వెల్ చేయబోతున్నారా?లేదా ఏమైనా వేరే సినిమా?" అని.దానికి స్పందిస్తూ, విష్ణువర్ధన్ "నేను ఏదైనా ముందుగా ప్రణాళిక చేయను.సమయం వచ్చినప్పుడు,ఏది చేస్తామో, అది మన చేతుల్లో ఉంటుంది"అన్నారు. పవన్ కల్యాణ్ సినిమాతో సీక్వెల్ చేయాలన్న ఆలోచన ప్రస్తుతం లేదని,ప్రతీది క్రమంగా జరుగుతుందని ఆయన వివరణ ఇచ్చారు.'పంజా' తర్వాత తెలుగులో సినిమాలు చేయకపోవడంపై కూడా ఆయన స్పందించారు."తెలుగులో ప్రతిపాదనలు వచ్చినప్పుడు, నేను వేరే ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాను. అందుకే ఇక్కడ సినిమాలు చేయలేకపోయాను,"అని చెప్పారు.ఇంకా, "ఒకవేళ నేను మరొక తెలుగు సినిమా చేయకపోతే, నా తల్లి ఊరుకోరని నాకు తెలుసు," అని ఆయన జోరుగా చెప్పాడు.ఈ వ్యాఖ్యలు, విష్ణువర్ధన్ యొక్క భవిష్యత్ ప్రాజెక్టులపై ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించాయి. ఆయనే ఇల్లు తెలుగులో మరొక సినిమా తీసే విషయంపై కూడా అనేక చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల, 'ప్రేమిస్తావా' చిత్రం సన్నివేశాలు, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సినిమా విషయంలో ఆయన చేసిన కృషి మరింతగా ప్రశంసించబడుతోంది.



EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.